కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 2, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు

## మంత్రి శ్రీధర్‌బాబును అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



2లో...

# ఈ ప్రభుత్వమైనా గుర్తించేనా..?





**వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణకు ఎదురుచూపులు**

**గత ప్రభుత్వంలో విఆర్ఏలకు అన్యాయం**

**ఇతర శాఖలకు తరలింపు**

**నేటికీ వేతనాలు రాని వైనం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో రెవెన్యూ శాఖతో పాటు గ్రామాల్లో విఆర్ఏ లేని లోటు ఎంతగానో కనపడుతుందని అధికారులతో పాటు గ్రామాల ప్రజలే తెలుపుతున్నారు. గత ప్రభుత్వం విఆర్ఏలను ఇతర శాఖలోకి బదిలీ చేసినప్పటికీ అందులో అనేక మందిని ఆయా శాఖలలో పూర్తిస్థాయిలో విధులు కేటాయించక నేటికి వేతనాలు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

2 లో..



# ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన

**రికార్డులు స్వాధీనం చేసుకున్న కార్యదర్శులు**

**గురువారంతో ముగిసిన పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం**

**నేటి నుండి ప్రత్యేకం**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గురువారం ముగిసింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పల్లెల్లో పాలన అందించనున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలకు తహశీల్ధార్లు, ఎంపిడివోలు, వ్యవసాయాధికారులు, పశువైద్యాధికారులు నాయబ్ తహశీల్దార్ ఎంపివోలను ప్రత్యేకాధికారులుగా నియమించగా మిగతా గ్రామ పంచాయతీలకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు గ్రామపంచాయతీల కార్యదర్శులు బుధవారమే సర్పంచులు, ఉపసర్పంచులు డిజిటల్ కీలు స్వాధీనం చేసుకున్నారు.

15లో...

# శిథిలావస్థకు చేరుకున్న మంథని వ్యవసాయ కార్యాలయ భవనం

**భయంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు**

మంథని - ప్రభాతవార్త: మంథని డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవటంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఎప్పుడేం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. మంథని మండల పరిషత్తు భవన సముదాయల వద్ద ఉన్న మండల వ్యవసాయ కార్యాలయ భవనం నిర్మాణం చేసి చాలా సంవత్సరాలు కావటంతో ఈ భవనంలోని పెచ్చులు పూర్తిగా రాలిపోతున్నాయి.

2 లో..



# మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వహించాలి



**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్**

**పోలీస్ అధికారులకు ఐసిజెఎస్, టిఎస్‌కాప్, సిసిటిఎన్ఎస్ అప్లికేషన్స్‌ల గురించి శిక్షణ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.

2లో...

# ఈ ప్రభుత్వమైనా గుర్తించేనా..?

మొదటి పేజి తురువాయి..

గత ప్రభుత్వం విఆర్ఎల సర్దుబాటు కోసం జివో నం.81 తెచ్చింది ఆ జీవో ద్వారా 61 సంవత్సరాల వయస్సుపై బడిన వారు,61 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న వారు అనే రెండు వర్గాలను సృష్టించింది 61 సంవత్సరాలు పై బడిన విఆర్ఎ వారసులకు వరి విద్యార్హత బట్టి ఓఎన్డి,రికార్డు అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగాలు ఇవ్వాలి అని,61 సంవత్సరాలు లోపు ఉన్న విఆర్ఎలందరిని ఇతర శాఖలో వారి విద్య అర్హతను బట్టి ఓఎస్డి రికార్డు అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్గా ప్రమోషన్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది.ఇట్టి జివో 81 వల్ల 55 సంవత్సరాల వయస్సు పైబడి 61 లోపు ఉన్న విఆర్ఎలకు నష్టం జరుగుతుంది అని రోడ్డు ఎక్కి నిరసన తెలిపిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు బలవంతంగా ఇతర శాఖలో సర్దుబాటు చేసింది.విఆర్ఎ వ్యవస్థ రద్దు సమయంలో,కొత్త రెవెన్యూ చట్టం అమలు చేసే సమయంలో అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పేస్కేల్ ఇస్తానని,55 సంవత్సరాల వయస్సుపైబడిన విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పిస్తాం అని గత కొన్ని తరాలుగా వారు గ్రామంలో చేస్తున్న సేవకు గుర్తుగా వృద్ధులుగా ఉన్న వారి స్థానంలో వారసులకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు.విఆర్ఎ జెఎసి నాయకులు మాట నమ్మి మూడు డిమాండ్స్ 1. విఆర్ఎలందరికీ పేస్కేల్ 2. అర్హత ఉన్నవారికి ప్రమోషన్,3.55 సంవత్సరాలపై బడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు పెట్టుకొని సమ్మెకు వెళ్లి మూడు నెలల సమ్మె చేస్తే జివో 81 ద్వారా 18 వేల మందికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగింది.2500 కుటుంబాలు రోడ్డున పడ్డాయి.55 సంవత్సరాలుపైబడి 61 లోపు ఉన్న విఆర్ఎలు కొందరు హైకోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం జివో 81 తయారు చేసేటప్పుడు సరియైన ఆలోచన చేయలేదు అని హైకోర్టు అభిప్రాయపడి మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.61 సంవత్సరాలుపై బడిన వారి వారసులకు ఇచ్చిన విధంగా 55 సంవత్సరాలుపైబడిన వారసులకు కూడా అవకాశం కల్పించాలని కోర్టు చెప్పిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు బలవంతంగా ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది.గత ప్రభుత్వం 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల విఆర్ఎలకు అన్యాయం చేసిన ఇచ్చిన మాట తప్పిన కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి సమక్షంలో న్యాయం జరుగుతుంది అనే నమ్మకంతో ఉన్నాం.గత ప్రభుత్వం చేసిన పొరపాటును కొత్త ప్రభుత్వం సరిచేయాలి అని ప్రభుత్వ పెద్దలకు వినతిపత్రం ఇస్తున్నాం కచ్చితంగా న్యాయం చేస్తా అని ప్రభుత్వం చెప్పుతుంది కానీ తెలంగాణ రాష్ట్రంలో జివో 81 వల్ల ఇతర శాఖలో సర్దుబాటు అయిన 55 నుండి 61 సంవత్సరాల విఆర్ఎలు ఇప్పటికే జనవరి 01, 2024 నాటికి 350 మంది ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పదవి విరమణ పొంది రోడ్డున పడ్డారు.మరికొద్ది మంది అతి త్వరలో పదవి విరమణ పొందడానికి సిద్దంగా ఉన్నారు.55 సంవత్సరాలు నుండి 61 సంవత్సరాలు వయస్సు గల విఆర్ఎలకు మెడికల్ ఇన్వాలిడేషన్ కూడా వర్తించకుండ పోయింది.ఇన్ని సంవత్సరాలుగా చేసిన సేవకు గత ప్రభుత్వం ప్రతి ఫలం లేకుండా చేసింది.55 సంవత్సరాలుపైబడి 61 లోపు ఉన్న 2500 మంది దళిత కుటుంబాలకు న్యాయం చేయడానికి టిఆర్ఇఎస్ఏ ముందు అడుగు వేసింది.టిఆర్ఎన్ఇఎ ద్వారా మాకు న్యాయం జరుగుతుందని 2500 కుటుంబాలు నమ్మకంతో ఉన్నారు.ఇతర శాఖలో జాయిన్ అయిన 55 సంవత్సరాలు 61 సంవత్సరాలు విఆర్ఎలు ఎంప్లాయి ఐడి తీసుకోవడానికి సానుకూలంగా లేరు పదవి విరమణ పొందడానికి అతి తక్కువ వయస్సు ఉండడం వలన ఉన్న జీవన ఆధారం కొలిపోతున్నాం అనే బాధతో ఐడిలు తీసుకోవడానికి సిద్దంగా లేరు.మా ఆరోగ్య పరిస్థితి సరిగా ఉండకపోవడం మాకు చదువు రాక పోవడం మా స్థానంలో మా వారసులు పనిచేస్తూ మా ఉద్యోగం వారికి వస్తుంది అనే ఆశతో ఉన్నారు.కానీ వారు ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.అతి తక్కువ సమయంలో పదవి విరమణ పొందడం వలన ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా విరమణ పొందుతూ జీవన ఉపాధి కోల్పోతున్నాం అని 2500 కుటుంబాలు మనోవేదనకు గురి అవుతున్నారు.అందరూ దళితులే కావడం వలన ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వలన బయటికి రాలేకపోతున్నారు.తాతల,తండ్రుల వారి నుండి మస్కూర్లుగా,సేత్ సింది,సుంకరులుగా,విఆర్ఎలుగా సేవ చేసిన మా స్థానంలో మా వారసులకు ఉద్యోగం కల్పిస్తూ మా కుటుంబాలకు నూతన ప్రభుత్వం న్యాయం చేస్తుంది ఏమో అని ఎదురు చూస్తున్నామని విఆర్ఎల ఆవేదన వీరి ఆవేదన ప్రభుత్వం ఎలా నెరవేరుస్తుందో వేచి చూడాలి.

# మంత్రి శ్రీధర్‌బాబును అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్



మొదటి పేజి తురువాయి..

**మంథని - ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ సమక్షంలో గురువారం ప్రమాణసీ ్వకారం చేసిన తరువాత కెసిఆర్ రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, ఐటీ శాఖమంత్రి శ్రీధర్బాబు అభినందించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే కార్యాక్రమానికి శాసనసభ వ్యవహారాల మంత్రిగా శ్రీధర్బాబు స్పీకర్తో పాటు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం కెసిఆర్ రాష్ట్ర మంత్రి శ్రీధర్బాబు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మంత్రి శ్రీధర్బాబు కెసిఆర్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి ఉన్నారు.

# మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..





స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న ఐసిజెఎస్, టిఎస్కాప్, సిసిటిఎన్ఎస్లకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసేటప్పుడు ఇంటరాగేషన్ రిపోర్ట్ నందు నిందితుల యొక్క పూర్తి వివరాలు సేకరించి సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఎంట్రీ చేయాలని ఎంట్రీ చేసేటప్పుడు నిందితుల యొక్క క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని అన్నారు.ఈ యొక్క డాటా బేస్ ద్వారా ఎన్నో కేసులు చేదించవచ్చని తెలిపారు.రాబోవు తరాల వారికి డాటా ఎంతో ముఖ్యమని ఏ చిన్న తప్పిదం లేకుండా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు.ప్రస్తుతం పోలీస్శాఖలో సాంకేతిక వ్యవస్థ కీలక భాగంగా ఉందని,ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్లో సరైన విధంగా నమోదు చేస్తూ మరింత పటిష్టమైన వ్యవస్థ రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి,వృత్తి నైపుణ్యంలో రోజువారి పురోగతి సాధించాలని అన్నారు.అనంతరం ఐసిజెఎస్,టిఎస్కాప్,సిసిటిఎన్ఎస్ అప్లికేషన్ల పనితీరుకుసంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐటీ కోర్ సిబ్బంది అధికారులకు వివరించారు.ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు,డిఎస్పీలు రవీంద్ర కుమార్,రవీంద్ర రెడ్డి,సిఐఎస్లు డిసిఆర్బి,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న మంథని వ్యవసాయ కార్యాలయ భవనం

మొదటి పేజి తురువాయి..



వర్షాకాలంలో వర్షం నీరు భవనంలోపలికి కారటంతో రికార్డు అన్ని తడిసిపోతున్నాయి. ఇక్కడ పనిచేసే ఉద్యోగులపై భవనం స్లాబ్ పెచ్చులు పడుతుండటంతో వారు భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ కార్యాలయ భవనం ఉద్యోగులు విదులు నిర్వహించటానికే స్థలం సరిపోవటం లేదు. రైతులు వస్తే వారు భయట నిలబడాల్సి వస్తుంది. మంథని మండలంలో 34 గ్రామపంచాయితీలు ఉండటంతో ఇక్కడికి రైతులు కూడ నిత్యం ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. చాలి చాలని స్థలంతో పాటు శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయంతో రైతులతో పాటు ఉద్యోగులు ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారు. శిథిలావస్థకు చేరుకున్న మండల వ్యవసాయ కార్యాలయ భవనాన్ని కూల్చివేసి నూతన భవనం నిర్మాణం చేయాలని గత ప్రభుత్వాని ్న సంబంధిత అధికారులు రైతులు ఎన్ని సారు ్ల విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని వారు వాపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుండటంతో మంథనిలో విశాలమైన నూతన వ్యవసాయ కార్యాలయ భవనాన్ని నిర్మించాలని మండల రైతులు కోరుతున్నారు. ఈవిషయంపైన మంథని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ను అడుగగా వ్యవసాయ కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరుకోవటంతో పెచ్చులూడి తమ ఉద్యోగులపై పడుతున్నాయని అదేవిధంగా భవనం చిన్నదిగా ఉండటంతో రైతులు వస్తే సరిపోవటం లేదని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్బాబు మంథనిలో నూతన వ్యవసాయ కార్యాలయ భవనాన్ని విశాలంగా నిర్మించే విధంగా చర్యలు తీకోవాలని ఆయన కోరారు.

# చిగురుమామిడి మండలంలోని.. గ్రామపంచాయితీల స్పెషల్ ఆఫీసర్లు వీరే

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు చెందిన సర్పంచ్ల పదవీ కాలం జనవరి 31వ తేదీతో ముగిసిన విషయం తెలిసిందే. అయితే ప్రజాపాలన నిమిత్తం సర్పంచ్ల స్థానంలో తిరిగి కొత్తగా ఎన్నికల నిర్వహించే వరకు వారి స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించింది. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు గాను స్పెషల్ ఆఫీసర్లు ఫిబ్రవరి 2వ తేదీ నుండి బాద్యతలు తీసుకోబోతున్నట్లు సమాచారం. ఇందులో బొమ్మనపల్లి, వినయ్సాయి (అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూ ఎస్), చిగురుమామిడి, మామిడిపల్లి నర్సయ్య (ఎంపిడీఓ), గాగిరెడ్డిపల్లి, ఎండీ ఖాజామొయినొద్దిన్ (సూపరింటెండెంట్ ఎంపిపి), గునుకులపల్లి, మామిడిపల్లి నర్సయ్య (ఎంపిడీఓ), ఇందుర్తి, పి శ్రావన్కుమార్ (ఎంపీఓ), కొండాపూర్, శ్రీధర్ (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్) లంబాడిపల్లి, పి శ్రావన్కుమార్ (ఎంపీఓ), ముదిమాణిక్యం, ఇప్ప నరేందర్ (తహశీల్దార్), ముల్కనూర్, జమునారాణి (అసిస్టెంట్ రిజిస్ట్రార్), నవాబుపేట, రంజిత్రెడ్డి (ఎంఏఓ), ఒగులాపూర్, శ్రీనివాస్రెడ్డి (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్) పీచుపల్లి, శ్రీనివాస్రెడ్డి (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్), రామంచ, పార్థసారధి (డిప్యూటీ తహశీల్దార్), రేకొండ, రంజిత్రెడ్డి (ఎంఏఓ), సీతారాంపూర్, పార్థసారధి (డిప్యూటీ తహశీల్దార్), సుందరగిరి, ఇప్ప నరేందర్ (తహశీల్దార్), ఉల్లంపల్లి, రాజశ్రీ (ఐసీడీఎస్ సూపర్వైజర్)లను నియిమించినట్లు తెలిసింది.

# నులి పురుగల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్లో నులి పురుగుల నివారణకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్త హీనతతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. నులి పురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవ్వరూ నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించి, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందించాలని అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపాబాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ రవి సింగ్, వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జె.రంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్డులో గల సద్దిమద్దుల సంఘం పక్కన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డాడు. బుధవారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు హుండీని పగలగొట్టి, నగదును ఎత్తుకెళ్లారు. ఆలయానికి ప్రతీ రోజూ స్వామివారి దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు ఉదయం హుండీని గమనించిన సద్దిమద్దుల సంఘం ప్రతినిధులకు సమాచారం అందించగా, సంఘం అధ్యక్షులు వంగ బాల్‌రెడ్డి ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆలయానికి వచ్చి హుండీని పరిశీలించారు. కాగా ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న పురాతన శివాలయం, బాలాలయంలో గత వారం రోజుల క్రితం దొంగలు చొరబడి చోరీకి విఫల యత్నం చేశారు. విషయాన్ని ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు మరువక ముందే ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీలో గల నగదును దొంగలు



అపహరించుకుపోయారు. ఈ సంఘటనలో ఆలయాలనే దొంగలు టార్గెట్ చేశారని మండలంలో ప్రచారం జరుగుతుంది.

# షార్ట్ సర్క్యూట్‌తో ఫొటో స్టూడియో, గిఫ్ట్ ఆర్టికల్ షాప్ దగ్ధం

- రూ.6లక్షల నష్టం - ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన





**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆంధ్ర బ్యాంక్ సమీపంలో గల ఫొటో స్టూడియో, గిఫ్ట్ ఆర్టికల్ షాప్ షార్ట్ సరూ క్యూట్ కారణంగా దగ్ధం అయ్యింది. బదనకల్ గ్రామానికి చెందిన కొమ్మేట శ్రీకాంత్ అనే వ్యక్తి ముస్తాబాద్ మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల నుంచి ఫొటో స్టూడియో నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటి లాగే షాప్ ష్వటర్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. రాత్రి 11గంటల సమయంలో ప్రమాదవశాత్తు పవర్ షార్ట్ సర్క్యూట్ జరగడం వలన పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో చుట్టూ పక్కల వారు గమనించి, షాప్ యాజమానికి సమాచారం అందించారు. వెంటనే షాప్‌కు తరలి వచ్చి మంటలను నియంత్రించారు. అప్పటికే షాపులో కొత్తగా తెచ్చిన కంప్యూటర్, ప్రింటింగ్ మిషన్, కీ చైన్లు, గిఫ్ట్ ఆర్టికల్స్, ఫొటో ఫ్రేమ్స్ అన్ని పూర్తిగా దగ్ధం అయ్యాయి. సుమారు 6లక్షల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవనాధారం ఈ ఫటో స్టూడియో కావడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో సదరు ఫొటో స్టూడియో నిర్వహకుడు కన్నీటి పర్యంతం అయ్యాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీకాంత్ అధికారులకు మొర పెట్టుకున్నాడు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బైతి పర్వ రాములు గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఆయన కుటుంబ సభ్యులను వారి నివాసం వద్ద రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగన్న, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు మృతుని కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్న బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మీకు మేమున్నామని, ఎవ్వరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. వారి వెంట ఎంపిటిసి సవిత ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు



రాజయ్య, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, రాజిరెడ్డి, యూత్ నాయకులు ఎల్లం దేవేందర్, ప్రవీణ్, రాజ్, కాక గౌడ్ తదితరులున్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పెద్దపల్లి హనుమంతునిపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజు గ్రామం నుంచి తన ద్విచక్ర వాహనం ఎపి 15 ఎటి 9940 నెంబర్ గల హోండా షైన్‌తో సాయంత్రం 6గంటల సమయంలో పెద్దపల్లి బస్టాండ్ వైపు వెళ్తున్న క్రమంలో గురువారం కునారం రోడ్డు వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో



కరీంనగర్ నుంచి గోదావరిఖని వైపు వెళ్తున న్ని లారీ నెంబర్ టిఎస్ 07 యుఎక్స్ నెంబర్ గల లారీ అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో గుర్రాల రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ, ఎఎస్ఐ రామస్వామి ఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీపీ ఫిర్యాదు

**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రోటోకాల్ పాటించడం లేదని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి ఎంపీపీ ఆరెల్లి దేవక్క పిర్యాదు చేశారు.గత ప్రభుత్వంలో చేసిన పనులకు నూతన శిలాపలకాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.వారివెంట నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# ఉరివేసుకొని ఆత్మహత్య



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంబు బీరయ్య (60) అనే వ్యక్తి తన ఇంట్లోని దులానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ ఎన్.రమాకాంత్ తెలిపారు. బీరయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సంవత్సరం క్రితం తన భర్త, ఇద్దరు కొడుకుల కోసం కొత్త ఇల్లు కట్టాడు. ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన అప్పులు, చిన్న కొడుకు గల్ఫ్ దేశం వెళ్లి అక్కడ సరైన ఉపాధి లేకపోవడం వల్ల, వ్యవసాయం ద్వారా వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో అప్పుల బాధతో మనస్థాపానికి గురై బుధవారం ఉదయం 11గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని దులానికి గురి వేసుకున్నాడు. ఈ మేరకు మృతుని భార్య సంబు వెంకటవ్వ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రమాకాంత్ తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

- కొండగట్టు పై ప్రత్యేక నిఘా - మల్యాల సిఐ దామోదర్ రెడ్డి



**మల్యాల, ప్రభాత వార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని మల్యాల సిఐ దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... సర్కిల్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా యువత చెడు మార్గంలో వెళ్ళకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, అంతేకాకుండా సెల్ ఫోన్ ల వలన వివిధ మోసపూరిత మెసేజ్‌లు, యాప్ ల వలలో పడి మోసానికి గురి కావద్దని, బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు. ప్రజలను భయబ్రాంతులకు గురి చేసి రౌడిజం చేసిన వాహన చట్టాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా ముఖ్యంగా కొండగట్టు ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు కదలికలపై 100 నంబర్ కి డయల్ చేసి లేదా సమీప ఎస్ఐ లేదా సిఐ కి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# పోలీసుల నిఘాతో పట్టుబడ్డ గంజాయి

- 560 గ్రాములు గంజాయి స్వాధీనం.. కేసు నమోదు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్–జమ్మికుంటలో రోడ్డులో నిర్వహిస్తున్న తనిఖీలలో పలువురు నిందితులు తనిఖీలలో తప్పించుకుందామని వెనుదిరగడంతో అనుమానం వచ్చి వారిని తనిఖీ చేయగా 560 గ్రాముల గంజాయి వారి వద్ద లభించినట్లు సిఐ రమేష్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంజాయి సరఫరా అవుతుందన్న పక్కా సమాచారంతో నిర్వహించిన గస్తీలో అజయ్, గండికోట గనిలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను చూసి పరారవుతున్నారనే అనుమానంతో వారిని అడ్డుకోనగా వారి వద్ద ఎండు గంజాయి సుమారు 560 గ్రాములు లభించిందని, వారిని పట్టుకుని విచారించగా వారు గత కొద్ది రోజులుగా గంజాయిని విద్యార్థులకు, కూలీలకు అందజేస్తున్నారని తెలిపారన్నారు. అరుకు ప్రాంతం నుండి వీరికి సరఫరా చేసిన దండుగుల వెంకటేష్, పర్శురాములు పరారిలో ఉన్నారని, పట్టుబడ్డ అజయ్, గనిలపై కేసు నమోదు చేసినట్లు సిఐ బొల ం రమేష్ తెలిపారు. హుజురాబాద్ మండల, పట్టణ పరిధిలో ఎవరైన గంజాయిని సేవించడం, విక్రయించడం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ హెచ్చరించారు.



# జిల్లా పంచాయతీ అధికారిపై కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

మెట్‌పల్లి, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ప ంచాయితీ అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శుల బదిలీల విషయంలో డీపీఓ ఆఫీస్‌లో ఒక కింది స్థాయి సిబ్బందిని పెట్టుకొని డబ్బులు వసూలుకు పాల్పడుతూ, ఇష్టారాజ్య ంగా వ్యవహరిస్తున్నా రన్నారు. గ్రామాలో ్ల అక్రమ లేఅవుట్ విషయంలో కూడా చూసి చూడనట్లు వదిలేస్తూ డీపీఓ, బీఆర్ఎస్ ఎమె ్మల్యేకు అనుకూలంగా మారి బీఆర్ఎస్ నేతగా పనిచేస్తున్నాడన్నారు. ఇట్టి విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. వేంపేట్ మాజీ ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, చిరంజీవిగౌడ్ పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## సాయిజీనియస్ హైస్కూల్‌లో వీడ్కోలు వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సాయిజీనియస్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తులో అవసరమైన లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన కోసం శక్తివంతంగా కృషి చేయాలన్నారు. మార్చిలో జరుగబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులను, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిథి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు చౌకి సుద, గణేష్, రమేష్, సురేష్, రాజేందర్, వసంత, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

కోరుట్ల, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నూతనంగా ఒక్క వెసులుబాటు కల్పించలేదని, వేతన జీవులకు పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేతి సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సీ, 80డీ, ఇంటి అద్దె, విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్లుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## సర్పంచ్ గా అందించిన సేవలు చిరకాలం ప్రజల గుండెల్లో నిలుస్తాయి

### జడ్‌పిటిసి శ్రీనివాస రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:

గ్రామాల్లో సర్పంచ్ గా చేసిన సేవలు చిరకాలం నిలుస్తాయని శంకరపట్నం జడ్‌పిటిసి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ అధ్యక్షురాలు ఉమ్మెంతల సరోజన ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు పదవీ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జడ్‌పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ గా గెలవాలంటే గ్రామాల్లో ప్రజలకు ప్రేమ, అనురాగాలతో ప్రజా సేవ అందించి సర్పంచ్ గా జీవనం కొనసాగించిన ప్రతి ఒక్కరు నేటి సప్త సమాజంలో రాజకీయ పదవుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు ఎంతో మంది ఉన్నారని, సర్పంచ్ పదవిలో ఉన్న ప్రతి పౌరుడు అందించిన సేవలను గ్రామాల ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని, 2018 లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎన్నో కష్టానష్టాలకు ఓర్చుకుని గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేశారని, ఆ దైవ ఆశీస్సులతో మరిన్ని రాజకీయ పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, ఎంపివో ఖాజా బషిరోద్దీన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవ రెడ్డి, సర్పంచులు రాజయ్య, భద్రయ్య, రవి, వెంకట రమణారెడ్డి, కిషన్ రావు, గోపు విజయ్ కుమార్ రెడ్డి, రజిత, అనూష, రేణుక, రంజీవ్ రావు, మల్లయ్య, సుష్మ, వసంత, అనిత, పంచాయతీ కార్యదర్శులు నర్సయ్య, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, గంగా, జమున, రవితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ ఓ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కాచాపూర్ గ్రామంలో ఇటీవల మాతంగి ఓదయ్య (65) గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబాన్ని గురువారం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా 5వేల రూపాయల నగదును, 25 కేజీల బియ్యాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగంపల్లి మల్లారెడ్డి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జీ మారుముల్ల శ్రీనివాస్, కనుకుంట్ల సంపత్, శనిగరపు ఓదయ్య, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రధానం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సాంఘిక శాస్త్ర మండల టాలెంట్ పరీక్షల్లో మండల టాపర్ పి. అమూల్య టిఎస్ఎంఎస్ ఓదెల, ద్వితీయ బహుమతి ఎం. అభిలాష్ టిఎస్ఎంస్ ఓదెల, తృతీయ బహుమతి కె. భావన కేజీబివి ఓదెల, ఎం. శిరీష టిఎస్ఎంఎస్ లు పొందారు. ఈ సందర్భంగా ఎంపికైనా విద్యార్థులను జడ్‌పిహెచ్ఎస్ ఓదెల ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ, చైర్మన్ అప్పనపల్లి వెంకటేశ్వర్ లు అభినందించి సర్టిఫికేట్స్‌ను ప్రధానం చేశారు. ఇందులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సిహెచ్ రవీందర్, ఎండి. రజాక్ మియా, టి, నీల సుదర్శన్‌లు పాల్గొన్నారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు కె. సుమన్, జె. వంశీ లు పరీక్ష నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ ఆటల పోటీలు నిర్వహించగా, విద్యార్థులకు బహుమతి ప్రధాన కా ర్యక్రమ ం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో శ్రీసరస్వతీ శిశుమందిర్ కున్న ప్రత్యేకత చాలా గొప్పదని, సనాతన ధర్మహిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడంలో ఈ పాఠశాల ఎప్పుడు ముందుంటుందన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే దైవం పట్ల, హిందూత్వం పట్ల క్రమశిక్షణతో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజంలో మంచి మార్గంలో నడపడానికి, వారి భవిష్యత్తును బంగారు బాటలో వెళ్లడానికి, విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పాఠశాల అధ్యాపక బృందానికి, యాజమాన్యానికి, విద్యాపీఠం పెద్దలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, సమితి కార్యదర్శి చెట్‌పల్లి శంకర్, ప్రబంధకారిని, కోశాధికారి, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## అర్చన సంఘ క్రమశిక్షణ అధ్యక్షులుగా మాధవాచార్యులు

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ధూప, దీప నైవేద్య అర్చక సంఘం క్రమశిక్షణ అధ్యక్షులుగా ఓరుగంటి మాధ వాచా ర్యులు, ఉపాధ్యక్షులుగా కర్నే సాంబయ్యలు ఎన్నిక య్యారు. హైదరాబాద్‌లోని తులా జ భవాని దర్శశాలలో ధూపదీప నైవేద్య సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది.

# క్యాలెండర్లను ఆవిష్కరించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
తెలంగాణ గిరిజన ఉపాధ్యాయుల జిల్లా సంఘం 2024 డైరీలు,క్యాలెండర్లను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి గిరిజన ఉపాధ్యాయుల సంఘం వినతిపత్రం సమ ర్పించారు. ఫిబ్రవరి-15 సేవాలాల్ జయంతిని హాలీడేగా ప్రకటించి,పాఠశాలకు ఉచిత విద్యుత్ అమలు చేయుటకై, ఉద్యోగులకు, పెన్షనర్స్ కు మెరుగైన పిఆర్సీ అమలు చేయాలని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందేలా చూడాలని ,పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సునా వత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరి పుల గోవింద్‌నాయక్, మాజీ జెడ్పిటిసి భూక్య సరళ సురేందర్ నాయక్, నగవత్ బాలు నాయక్,రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ,సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్య క్షుడు భూక్య గోవింద్‌నాయక్,మాజీ టియన్‌జివో నేత,పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ఎఈవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూక్య సురేందర్‌నాయక్, టౌన్ ప్రెసిడెంట్ ప్రకాష్‌నాయక్,సర్పంచ్ ఆకుల రాజిరెడ్డి, యండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసి యేషన్ జిల్లా, డివిజన్, మండల పట్టణాల ప్రతి నిధులు జగిత్యాల ఎమ్మెల్యేను కలిసి తమ సమ స్యలను వివరించారు. అనంతరం అసోసి యేషన్ ముద్రించిన 2024 డైరీలను, క్యాలెండర్లను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ,మలి దశ ఉద్యమాల్లో కెసిఆర్‌తో వెంట నడిచిన పెన్షనర్లకు ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పిఆర్సీ లో 43 శాతం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. పెన్షనర్లకు 70 ఏళ్లకే క్వాంటం పెన్షన్ అందించా రన్నారు. పెన్షనర్లకు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతిపై ఆదాయపు పన్ను విధించడంపై పెన్షనర్ల అసోసి యేషన్ చేస్తున్న ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాద న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్య క్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వ నాథం, సహాయ అధ్యక్షుడు పిసి హన్మం తరెడ్డి, ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్‌రావు, సత్య నారా యణ, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి విట్టల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోశాధికారి నర్సయ్య, జాయింట్ సెక్రటరీలు, ఎండి ఎక్బాల్, నారాయణ,సయ్యద్ యూసుఫ్, హన్మండ్లు, మల్యాల్ అధ్యక్షుడు యాకూబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ప్రతినిధులు దేవేందర్ రావు,కండ్లే గంగాధర్, గంగారెడ్డి, మురళీధర్, జిల్లా,వివిధ మండలాల ప్రతి నిధులు పాల్గొన్నారు.



# ముఖ్యకార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

**బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

*గంగాధర,ప్రభాతవార్త.*
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 3న చొప్పదండి నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగాధర మండలం విఎస్ గార్డెన్‌లో నిర్వహించబోయే ఈ సమావేశానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరవుతారని అన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు, అన్ని వర్గాల బిఆర్‌ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

# గంగాధర గ్రామ పాలకవర్గం కృతజ్ఞత సమావేశం

*గంగాధర,ప్రభాతవార్త..*



తెలంగాణా రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవికాలం గత నెల 31తో ముగియడంతో గంగాధర గ్రామంలో ఇంతవరకు కొనసాగిన సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ ఆధ్వర్యంలో పాలక వర్గం కృతజ్ఞత సమావేశం నిర్వహించుకున్నారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామానికి సర్పంచ్‌గా తాను చేసిన సేవలకు పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మనస్ఫూర్తి సేవ చేశానని మున్ముందు కూడా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ధన్యవాదాలు తెలి పారు. గ్రామ సమస్యలపై తన వంతు బాధ్యతగా నిర్వర్తించానని అన్నారు. ఇక ముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్**

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



సమస్యల సత్వర పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు బుర్ర రాములు గౌడ్ అన్నారు. మండలంలోని కీచులాటపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు గత ఆరు సంవత్సరాల నుండి వ్యవసాయ భూములకు వెళ్లేందుకు దారి కావాలని గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకవచ్చిన సమస్య పరిష్కారం కాలేదని, స్పందించలేదని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దృష్టికి రైతులు తీసుకరాగా వెంటనే స్పందించిన విప్ రైతుల సమస్యను త్వరగా పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. అనునిత్యం ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారిస్తున్న విప్‌కు రైతులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, నాయకులు కడారి తిరుపతి, ఆకుల విష్ణు, దీకొండ అజేయ్ కుమార్, వంశీధర్ రావు, కుంచె రాజేందర్, మల్యాల ఎల్లయ్య, గుడివందుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# కెడిసిసిబి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*చందుర్తి, ప్రభాతవార్త.*
కెడిసిసిబి సేవలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయంలో ఐకెపి సిసిలు, సిఎలతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. కెడిసిసిబి బ్యాంక్ సేవలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు తక్కువ వడ్డీపై రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలకు ఇచ్చే లింకేజీ రుణాలను కెడిసిసిబి శాఖ ద్వారా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెడిసిసిబి బ్రాంచి మేనేజర్ అజయ్, ఐకెపి ఎపిఎం రజిత, సిసిలు, సిఎలు పాల్గొన్నారు.





# పెన్షనర్లకు నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

**టిపెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2024-25 కేంద్ర బడ్జెట్ పెన్షనర్లను తీవ్రంగా నిరాశ పరిచిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గాజుల నర్సయ్య,పిలుపు మేరకు జగిత్యాల జిల్లా పెన్షనర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పెన్షనర్లు గత 7 ఏళ్లుగా ఢిల్లీ వెళ్లి జంతర్‌మంతర్ వద్ద ధర్నాలు చేస్తున్నా మని పెన్షనర్స్ జెఎసి కేంద్ర చైర్మన్ గాజుల నర్సయ్య ఆధ్వ ర్యంలో ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రికి,ఎంపిలకు వినతిపత్రాలు సమర్పి స్తున్నామని, ఈసారి కూడా తమ ఆశలు వమ్ముచేస్తే మళ్లీ మార్చి మొదటి వారంలో ధర్నాలు, వినతిపత్రాలు, అందజేసి, అలాగే ప్రధానమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతూ డిమాండ్ చేసామన్నారు. ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు, చేసే వరకు మా ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతాయన్నారు.

# గంజాయి పట్టివేత

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి మండల తుమ్మెనాల గ్రామ సమీపాన గల గుట్ట వద్ద గంజాయి విక్రా యానికి యత్నించిన ఇరువురిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు అబ్కారీ శాఖ సిఐ ముత్యం తెలిపారు. సారం గాపూర్ మండల రంగపేట గ్రామానికి చెందిన ధర్మారం అశోక్, అన్నవేణి గంగాధర్‌లు గంజాయి విక్రయించ డానికి ప్రయ త్నించారని, సమా చారం తెలుసుకొని వారిని పట్టు కోవడం జరిగిందని వారి నుండి 150 గ్రాముల గంజాయిని సైతం స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# తీసుకున్న రుణాలను సద్వినియోగించుకోవాలి

*ధర్మపురి,ప్రభాతవార్త :*



రైతులు వ్యవసాయ సాగుకోసం తీసు కున్న రుణాలను సద్విని యోగించు కోవాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురి ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురు వారం నలుగురు రైతులకు బావి తవ్వకం, పైపుల ఏర్పాటు కోసం రూ.24 లక్షల విలువ గల చెక్కులను ఆయన అందించారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుందని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు ఎల్లా గౌడ్, రవి సహకార సంఘం సిఈవో అయ్యో రాజేష్ పాల్గొన్నారు.

# జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాలపై టాలెంట్ టెస్ట్





**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాలు 2024 లో భాగంగా పట్టణంలోని విజయసాయి సెంట్రల్ హై స్కూల్, విజడమ్ హై స్కూల్‌లో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్‌కుమాం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి హాజరై టాలెంట్ టెస్ట్‌లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ మేరకు వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత కుమార్ మాట్లాడుతూ విద్యాసంస్థల బస్ డ్రైవర్ వయస్సు 60సం.లకు మించరాదని, పరిమితికి మించి విద్యార్థులను బస్సులో ప్రయాణం చేయరాదని, మద్యం తాగి వాహానాన్ని నడుపరాదని విద్యాసంస్థలు ప్రతి బస్సుకు ఒక అటెండర్‌ను ఉంచవలెనని తెలిపారు. అలాగే ఫోన్‌లో మాట్లాడుతూ పాటలు వింటూ వాహ నాలను నడపరాదని ప్రతి వాహానానికి రిజి స్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూ షన్, పేపర్స్ పొంది ఉండాలని తెలి పారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు కల్గి ఉండాలని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఖాసిం సాహెబ్, విజయ సాయి హై స్కూల్ ప్రిన్సిపాల్ పుల్ల ప్రదీప్‌గౌడ్, స్కూల్ యూని యన్ అధ్యక్షుడు వెంకటరామరావు, స్కూల్ ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త





## మహిళలకు రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

**మల్యాల, ప్రభాతవార్త:**
కొడిమ్యాల మండలం గౌరాపూర్ గ్రామానికి చెందిన రాధ అనే మహిళ కరీంనగర్ లోని మహావీర్ ఆసుపత్రిలో కాలు ఆపరేషన్ నిమిత్తం చేరగా అత్యవసరంగా వైద్యులు ఆమెకు ఓ పాజిటివ్ రక్తం కావాలని చెప్పడంతో సంబంధిత రోగి కుటుంబ సభ్యులు మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూడం రామాంజనేయులను సంప్రదించారు. ఈ మేరకు ఆయనకు కరీంనగర్ లోని ఎన్‌సిసి క్యాంపస్‌లో విధులు చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ అక్షయని సంప్రదించి రక్తదానం ఇప్పించేందుకు ఒప్పించి గురువారం ఆసుపత్రిలో మహిళకు రక్తదానం చేశారు.

## వరి,మొక్కజొన్న పంటల పరిశీలన

**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండలంలోని వడ్కపూర్ గ్రామంలో గురువారం రోజున వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఈవో) రాకేష్,వరి,మొక్కజొన్న పంటలు సందర్శించారు.వరి పొలంలో ఎక్కువగా మొగి,రెక్కల పురుగు ఉధృతంగా ఉన్నందున నివారణ చర్యలుగా క్లోరంత్రానిలిప్రోల్ గుళికలు 3జీ వి కానీ,కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 8 కిలోలు చల్లుకోవాలని లేదా టేట్రనిలిప్రొల్ 0.5 మిల్లీ లీటర్/లీటర్‌కు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు ఉన్నందున లాంబ్డా సైహాల్‌త్రిన్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్‌ని కాని మొక్కల సుడులు తడిచే విధంగా స్ప్రే చేయాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఐతే చంద్రశేఖర్,ధూళికట్ట తిరుపతి,మొగురం శంకరయ్య, సుంకే మధు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

**- ఎంపిడివో కె.రామ్మోహన్‌చారి**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులు అహర్నిశలు కష్టపడి చదివి,రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, కాల్వశ్రీరాంపూర్ మండల ఎంపీడీవో,శ్రీ కె.రామ్‌రామ్‌న్ చారి కోరారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ జెడ్పి హైస్కూల్లో మోటివేషనల్ స్పీకర్లు చాట్ల ఆగయ్య, ఎస్ పురుషోత్తంలతో కలిసి ఎసెస్సీ విద్యార్థినీ,విద్యార్థలకు మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళికా బద్ధంగా చదివినప్పుడు ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవకాశముందున్నారు. పదో తరగతి చదివే పిల్లల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోందని,వారు రెగ్యులర్‌గా తరగతులకు హాజరై,విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.




ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు అపారమైన బోధనానుభవం, విషయ పరిజ్ఞానమున్న అధ్యాపకులచే విద్యాబోధన చేయిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ఎంఈవో రాజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంప త్‌యాదవ్, తహసీల్దార్ జహెద్‌పాషా, ఎంపీవో గోవర్ధన్,మోటివేషనల్ స్పీకర్లు ఆగయ్య, పురుషోత్తం,మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్క ఎఫెక్ట్

### కొండగట్టులో ఆర్జిత సేవలు నిలిపివేత...!!

**మల్యాల, ప్రభాతవార్త:**



మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం మూలంగా ఆలయంలో నిర్వహించే వివిధ ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రతి శని, ఆది, మంగళ వారాలలో ఆలయంలో నిర్వహించే సత్యనారాయణ వ్రతాలు, అభిషేకాలతో పాటు వాహన పూజ లాంటి ప్రత్యేక ఆర్జిత సేవలను ఈనెల 20 వరకు రద్దు చేసినట్లు, తిరిగి ఈనెల 21 నుండి యధావిధిగా కొనసాగించబడతాయని, భక్తులు సహకరించాలని ఆలయ ఈవో కోరారు.

## నేటి నుండి స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల కాలపరిమితి ఐదు సంవత్సరం ముగియడంతో నేటి నుండి స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం కానునట్లు అధికారులు తెలిపారు. అంకంపల్లి ఏఈవోఏ రాజు,ఆరేపల్లి ఎస్ సరోజన హెల్త్ సూపర్వైజర్ ఆసనపల్లి స్వాతి,సూపర్వైజర్ ఐసిడిఎస్ చిన్నరాతుపల్లి సూపరిండెంట్ సురేష్,ఇదిలాపూర్ సావిత్రి ఐసిడిఎస్ గంగారం ఎండి జహీద్ పాషా,ఎమ్మార్వో ఇప్పలపల్లి సీనియర్ అసిస్టెంట్ ఆర్ రవి,జాఫర్కంపేట్ సిహెచ్ రమేష్, ఏఈవో కిష్టంపేట్ కే ధీరజ్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ కూనారం ఎంపీడీవో రామ్మోహన్‌చారి లక్ష్మీపురం ఏఈవో శ్రీనివాస్‌రెడ్డి,మడిపల్లి ఎండి హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ మడిపల్లి కాలనీ నరసయ్య, ఎఫ్ఎస్ఓ మల్యాల ఎన్ ప్రవళిక,ఏఈ ఆర్డబ్ల్యూఎస్ మంగపేట జి.సునీత,వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ మీర్జంపేట జి.సురేష్,వెటర్నరీ డాక్టర్ మోట్లపలిజ్ల ఎస్ గోవర్ధన్,మండల పంచాయతీ ఆఫీసర్ పందిళ్ళ కె.శ్రీనివాస్,హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పెద్దంపేట పూర్ణచందర్,ఏఈవో పెద్దరాతుపల్లి బి.చంద్రకళ, సీనియర్ అసిస్టెంట్ పెడగపల్లి ఎంఏ రఫ్,మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ కాల్వశ్రీరాంపూర్ నాగయ్య,ఫారెస్ట్ ఆఫీసర్ తారపల్లి వి.శ్రావణ్‌కుమార్,ఏఈ ఇరిగేషన్ వెన్నంపల్లి డి.నాగార్జున,ఏవో నియమించినట్లు అధికారి తెలిపారు.

## ఉత్తమ అవార్డు తీసుకున్న ఎస్సై వెంకటకృష్ణ,ఏఎస్ఐ శ్రీనివాసరావు లకు ఘన సన్మానం



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రోజున జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సన్మానం చేయడం జరిగింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు తీసుకున్న ఎస్సై వెంకటకృష్ణకి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజల్లో స్నేహభావంతో ఫ్రెండ్లీ పోలీస్ అనే విధి విధానాలకు అనుకూలంగా పనిచేసిన ఎస్సై వెంకటకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరితో పాటు జూలపల్లి ఏఎస్ఐ శ్రీనివాస్‌రావును కూడా ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్‌రెడ్డి,దాడి కుమార్,ఎలిగేడు మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు,కొట్టే సంజీవ్,కన్నం సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మైలారపు లింబాద్రి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్ కర్మాన్‌ఘట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య ఏకైక ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సనా మ్మనోత్సవ కార్యక్రమం మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనా రాయ ణ అధ్యక్షతన జరగ గా మాజీ రాజ్యసభ సభ్యులు గిరిష్ సంఘీ, టిజి వెంకటేష్‌లు ముఖ్య అతి థులుగా హాజరవ్వగా పట్టణానికి చెందిన మహాసభ కార్యదర్శి మైలా రపు లింబాద్రి గురువారం హాజరయ్యారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రాజ కీయంగా ఆర్యవైశ్యులు వెనుకబడి ఉన్నారాని పార్టీలకు అతీతంగా వైశ్య లు ఎవరైనా ఎన్నికల్లో నిలబడితే




# పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించిన సిఎంకు కృతజ్ఞతలు

**సిరిసిల్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలుముల స్వరూప**




**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :** ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 60 రోజుల్లో సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి 10 కోట్ల ఎస్‌డిఎస్ నిధులను విడుదల చేయడం పట్ల హర్షం తెలిపారు. ఈ నిధుల విడుదలకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిలకు పట్టణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం 40 కోట్ల నిధులను ఆపాలని చూస్తోందని సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ఆరు నెలల క్రితం జరిగిన పనులకు గత ప్రభుత్వంలో జరిగాయని అప్పుడే వీటికి సంబంధించిన నిధులు ఇవ్వకుండ ఆపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ పాలకవర్గ నిర్లక్ష్యంతోనే కరంట్ బిల్లులు పేరుకుపోయాయని, కనీసం కార్మికులకు కూడ జీతాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకువచ్చారని దుయ్యబట్టారు. వైకుంఠదామంలో పని చేస్తున్న కార్మికులకు గత 8 నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జనరల్ ఫండ్‌కు సంబంధించిన నిధులు ఏం చేశారో ప్రజలకు వివరించాలని స్వరూప డిమాండ్ చేశారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుపు శ్రీదేవిలు మాట్లాడుతూ ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలతో మాట్లాడుతున్న సమయంలో తోపులాట జరిగిందంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఎవరిని తోసేయలేదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఆడెపు చంద్రకళ, పట్టణ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, సరిత, రోజా, బూట్ల లత, జయలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎండి మంజూర్ పనితీరు భేష్




**రామగిరి-ప్రభాతవార్త :** మండలంలోని లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్,నాగేపల్లి సర్పంచ్ కొండవేణ ఓదెలు,వన్నూరు సర్పంచ్ అల్లం పద్మ,రాజాపూర్ సర్పంచ్ పాశం ఓదెలు మరియు పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఆయా గ్రామాల్లోని కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సర్పంచులకు మరియు ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు పూలమాల,శాలువాతో సన్మానం చేశారు.ఈ క్రమంలో భాగంగా లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్ తో పాటు ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు స్థానిక ఎంపీటీసి,కార్యదర్శి,పొంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ ఎండి మంజూర్ చేసిన సేవలను కొనియాడుతూ వారి పనితీరు భేష్ అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంజూర్ మాట్లాడుతూ సర్పంచ్ గా నన్ను నాతోపాటు పాలకవర్గాన్ని ఎన్నుకున్నందుకు గ్రామప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గడిచిన ఐదు సంవత్సరాలు గ్రామంలోని డ్రైనేజీలు,వీధిదీపాలు,పల్లెప్రగతి,వానరవనం,సీసీరోడ్లు,ఇంకుడు గుంతలు మొదలగు పనులు 100శాతం పూర్తి అవడంలో మాతో పాటు ఉండి మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వ దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసి కొట్టె సందీప్,కార్యదర్శి అమల,సీఏ,ఏఎన్ఎం,అంగన్వాడీ.ఆశా,పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఓదెల, ప్రభాత వార్త :** ఓదెల మండల కేంద్రంలో జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు బి. ప్రభాకర్, ఎండి. మెహరాజుద్దీన్‌లకు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు బదిలీ అయిన ఉపాధ్యాయులకు గజమాల వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులచే వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సెప్టెంబర్ లో జరిగిన బదిలీలలో భాగంగా పాఠశాల నుండి బదిలీ కావడం సహజమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, దాసరి అశోక్, ఫ్రాన్సిస్ రెడ్డి, జై, వంశీ, సుమన్, సిహెచ్ రవీందర్, ఆర్. రాములు, బి. కళ్యాణి, టి. శారద, డి. సురేష్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్పెషల్ ఆఫీసర్ల పాలన

**ఎలిగేడు,ప్రభాతవార్త :** సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఫిబ్రవరి 2 నుండి స్పెషలాఫీసర్ల పాలన కోసం ప్రభుత్వం గ్రామాల వారీగా స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. బుర్హానిమియాపేట కు రజిత ధూళికట్ట కు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎలిగేడుకు తిరుపతిరావు ,లాలపల్లెకు ఉమాపతి,లోకపేటకు శ్రీనివాస్, ముప్పిరితోటకు అనిల్‌రెడ్డి,నారాయణపల్లెకు మహేశ్వర్‌రెడ్డి,నర్సాపూర్ కు యశస్వి రాములపల్లెకు కిరణ్,రాకెట్లేవపల్లెకు సూర్యకళ,శివపల్లికి ఎంఈవో కవిత,సుల్తాన్‌పూర్‌కు తహసీల్దార్ స్వర్ణను నియమించారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 11-45 నిమిషాలకు స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు,పంటి పై స్పర్శలేని గోధుమ వర్ణ మచ్చల గురించి,నొప్పి తెలియని మచ్చల గూర్చి పూర్తిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి,డిప్యూటీ పారా మెడికల్ అధికారి ప్రకాష్‌రావు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్,కళాశాల సిబ్బంది,కమ్యూనిటీ ఆరోగ్య అధికారి ఎండి కలీమొద్దీన్,సూపర్వైజర్ వసంత,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# పొన్నంపై కారుకూతలు కూస్తే ఊరుకోం...

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ప్రచారం చేస్తూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చూస్తు ఊరుకోమని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో వేదికపైకి కార్యకర్తలందరు ఒకేసారి రావడంతో స్వయంగా మంత్రి కార్యకర్తలతో ఉన్న చనువుతో సరదాగా పక్కకు ఉంచడం జరిగిందన్నారు. గతంలో మంత్రి కార్యక్రమం ఉంటే వేయ్యి మంది పోలీసుల భద్రతా మధ్య జరిగేదని బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు దీనిని వక్రీకరించారని ఆరోపించారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలను మానుకో వాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# బడితండా గామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం




**రుద్రంగి ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో రుద్రంగి మండలం బడి తండా గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఎంపీటీసీ గుగులోత్ గంగిబాయి, అధికారులు, నాయకులు గురువారం వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గుగులోత్ మాలి బాయి, ఉపసర్పంచ్ మాలోత్ కోటి బాయి, వార్డు సభ్యులను శాలువతో సత్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం




**రామగిరి-ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఆర్ సేన ఆధ్వర్యంలో జనవరి 26న కల్వచర్ల గ్రామంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో అనేక మంది చిన్నారులు పాల్గొన్నారు.దేశభక్తి ప్రధాన అంశంగా తీసుకొని చిత్రాలు వేసిన చిన్నారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అతిథిగా సర్పంచ్ గంట పద్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితంగా ఈరోజు మన హక్కులు సాధించుకోగలిగామన్నారు.అలాగే భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు రాజ్యాంగం కేవలం న్యాయవాదులు సమర్పించిన పత్రం కాదు,ఇది దేశ ప్రజల జీవితాలను నడిపే వాహనం,దీని స్ఫూర్తి ఎల్లప్పటికి నిలిచి ఉంటుంది అని అన్నారు.చిన్న పిల్లల్లో దేశభక్తి నింపాలనే సదుద్దేశంతో జీవీఆర్ సేన మరియు లయన్స్ క్లబ్ సెంటినరికాలని ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం అభినందనీయం అని,ఇలాంటి పోటీలు ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఉపయోగపడతాయని మరియు ఈ పోటీలకు ఆర్గనైజర్ గా పనిచేసిన లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య ను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం 45 మంది పాల్గొన్న ఈ పోటీలలో 12 మంది విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి,లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మోలుమూరి శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ డైరెక్టర్స్ కళాధర్‌రెడ్డి,జీవీఆర్ సేన సభ్యులు మేకల మారుతి, అనవేని కుమార్,గొల్లపల్లి అభిలాష్,దొంతుల మారుతి పాల్గొన్నారు.

# చక్రం తిప్పుతున్న ఒడితల ప్రణవ్.. చేజారిపోతున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





- కాంగ్రెస్‌లో చేరిన 13మంది మున్సిపల్ కౌన్సిలర్లు
- జమ్మికుంట అభివృద్ధికి కట్టుబడి ఉన్నం మంత్రి పొన్నం హామీ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాలలో ఎప్పుడు ఏదో కొత్త సంచనాలకు కేంద్ర బిందువుగా మారుతున్న కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఆనాడు రాష్ట్రంలో రాజకీయాలంటేనే చాలా కాస్ట్లీ గురూ.. అన్న వదానికి నాంది పలికింది. 2021 అక్టోబర్ ఉప ఎన్నికల్లో.. తిరిగి 2023 డిసెంబర్‌లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో ఏడుసార్లు గెలిపించిన ఆ ప్రజలే.. ఆ నాయకున్ని తిరిగి ఓటర్ విలువ అంటే ఏమిటో..? కార్యకర్త విలువ అంటే ఏమిటో..? ఆ నాయకునికి చవిచూపించారు.. మార్పు కోరుకున్నారు. రాష్ట్రమంత ఒక పాట పాడితే.. ఇక్కడ మాత్రం హుజురాబాద్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని భుజాలపై ఎక్కించుకున్నారు. దీనితో రాజకీయంగా సమలోచనలు చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు రాజకీయంగా ఆరితేరిన గురువుల సలహాలు, సూచనలతో నియోజకవర్గంలో చక్రం తిప్పుతుండడంతో.. బిఆర్ఎస్ పార్టీలోని శ్రేణులు ఒక్కొక్కరుగా చేజారిపోతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీలో ఇద్దరు కాం గ్రెస్ సభ్యులు 28మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యులు ఉన్నప్పటికి స్వపక్షంలోనే విపక్షంగా మారి.. 16మంది మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టారు. నెల రోజుల పాటు కొనసాగిన ఈ రాజకీయ క్యాంపులు చిట్ట చివరకు అవిశ్వాస తీర్మాణం శాస్త్రీయకోణంలో వీగిపోయింది. అవిశ్వాసాన్ని నెగ్గించుకులేకపోయిన కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయంగా మింగుడు పడకపోవడంతో.. ఒడితల ప్రణవ్‌బాబు, పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో వారం రోజులు తిరగకముందే బుధవారం రాత్రి హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉదయమే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన 13మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు.. ఆ వెంటనే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని తీర్థం పుచ్చుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలలో మార్పులు, చేర్పులు పార్టీల రంగులు మారడం మరువైంది.. రానున్న పార్లమెంట్ ఎన్నికల తర్వాత మార్పులు జరుగుతుందని, మేధావులు అంచనాలు వేసిన ఆ అంచనాలను తలకిందులు చేస్తూ.. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు రాష్ట్ర నేతల సహకారంతో జంప్‌జలానీలకు రెడ్ కార్పేట్ వేస్తున్నారు. దీనితో నియోజకవర్గంలోని అనేక హోదాలలో పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. దీనికి ఒడితల ప్రణవ్‌బాబు చేయుతనిస్తుండడంతో రాజకీయాలు చాపకింద నీరులాగా.. ముందుకు సాగుతున్నాయి. సమీపాన ఉన్న హుజురాబాద్ మున్సిపాలిటీలో కొందరు కౌన్సిలర్లు అసంతృప్తితో రగిలిపోతున్నట్లు అలాంటి వారు కొంత మంది ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరిపినట్లు.. విశ్వసనీయంగా తెలియవచ్చింది..?

**జమ్మికుంట అభివృద్ధికి కట్టుబడి ఉన్నం.. మంత్రి పొన్నం**

కరీంనగర్ జిల్లాకే పెద్ద వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు అభివృద్ధిలో సముచిత స్థానం కల్పిస్తామని పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్‌లో చేరిన జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఒడితల ప్రణవ్‌బాబు పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డిలు నియోజకవర్గంలో మరికొంత మంది బిఆర్ఎస్ శ్రేణులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. రేపు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గెలుపే ధ్యేయంగా రాజకీయంగా పావులు కదుపుతున్నారు.

# అంతర్జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులకు సన్మానం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులను ముఖ్య అతిథులుగా వచ్చిన పెన్షనర్ల సంఘం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ రావు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చదువుతో పాటు ప్రతి ఒక్కరు అమ్మాయిలకి ఇప్పుడున్న సమాజంలో ఆత్మరక్షణకు కరాటే విద్య అవసరం అన్నారు. గత నెల 28న హైద్రాబాద్ మహానగరంలోని దిల్‌సుఖ్‌నగర్‌లో సురూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఓపెన్ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు హుజురాబాద్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ ఎస్‌కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొంది, ఈ అంతర్జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు 11 సంవత్సరాల విభాగంలో కటాస్‌లో గోల్డ్ మెడల్ ఎస్‌కే షాదుల్లా బాబా, 9సంవత్సరాల విభాగంలో కటాస్ సిల్వర్ మెడల్ మహమ్మద్ లతీఫ్ బాబా అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో మాస్టర్ ఎస్‌కే జలీల్ అభినందించిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఖాలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, రిటైర్డ్ యం జమదగ్ని, మహమ్మద్ అలీమ్, తులసి, లక్ష్మణమూర్తి, కొలిపాక సమ్మయ్య, సందీప్‌లు అభినందించారు.

# వారి వయస్సు 123 సంవత్సరాలు

- తప్పుల తడకగా ఓటర్ లిస్టు - వేలకొద్ది తప్పులు
- తలలు పట్టుకుంటున్న బిఎల్‌ఓలు - సరియైన సమాచారం అందించిన తప్పిదం ఎక్కడ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి మండలంలోని పలు ఓటర్ జాబితాలలో వారి వయస్సు 123 సంవత్సరాలుగా నమోదైంది. వాస్తవానికి వారి వయస్సు 123 సంవత్సరాలు ఉండదు. బిఎల్‌ఓలు ఇంటింటా సర్వే నిర్వహించి అభ్యర్థి ఫోటో ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల జాబిత ధృవీకరణ పత్రాలను సేకరించి అధికారులకు అందజేశారు. అయిన చాలామంది ఓటర్ల వయస్సు 123 సంవత్సరాలుగా నమోదు కావడంతో ఓటర్లు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని గ్రామాలలో 50 పోలింగ్ స్టేషన్లు ఉండగా, చొప్పదండి పట్టణంలో 18 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. పట్టణంలోను, మండలంలోను ఉన్న పోలింగ్ స్టేషన్లలో ప్రతి పోలింగ్ స్టేషన్‌లలో ఓటరు వయస్సు 123 సంవత్సరాలుగా ఉన్నట్లు చాలామంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో 151 పోలింగ్ స్టేషన్‌లో 169 మంది ఓటర్లు, 145 పోలింగ్ స్టేషన్‌లో 180 మంది ఓటర్లు, 148 పోలింగ్ స్టేషన్‌లో 185 మంది ఓటర్లు, 149 పోలింగ్ స్టేషన్‌లో 32 మంది ఓటర్లు, 150 పోలింగ్ స్టేషన్‌లో 150 మంది ఓటర్లు, 152 పోలింగ్ స్టేషన్‌లో 88 మంది ఓటర్లు, 153 పోలింగ్ స్టేషన్‌లో 10 మంది ఓటర్లు, 154 పోలింగ్ స్టేషన్‌లో 30 మంది ఓటర్లు, 155 పోలింగ్ స్టేషన్‌లో 99 మంది ఓటర్లు, 140 పోలింగ్ స్టేషన్‌లో 222 మంది ఓటర్లు, 146 పోలింగ్ స్టేషన్‌లో 151 మంది ఓటర్లు, 144 పోలింగ్ స్టేషన్‌లో 140 మంది ఓటర్లు, 143 పోలింగ్ స్టేషన్‌లో 160 మంది ఓటర్లు,156 పోలింగ్ స్టేషన్‌లో 55 మంది ఓటర్లు, 147 పోలింగ్ స్టేషన్‌లో 180 మంది ఓటర్లు, 139 పోలింగ్ స్టేషన్‌లో 87 మంది ఓటర్లు, 156 పోలింగ్ స్టేషన్‌లో 50 మంది ఓటర్లు 123 సంవత్సరాలు ఉన్నట్లుగా ఓటర్ల జాబితాలో నమోదైంది. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది ఇంటింటికి తిరిగి వారి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి అభ్యర్థి ఫోటో, ఆధార్ కార్డు, 10వ తరగతి మార్కుల జాబితా అన్ని వివరాలను దరఖాస్తు ఫారంతో నింపి అధికారులకు సమర్పించారు. మరి 123 సంవత్సరాలు ఉన్నట్లుగా తప్పు ఎలా దొర్లిందని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాంకేతిక లోపాల... సిబ్బంది నిర్లక్ష్యమా... తెలియడం లేదు. ఇది కేవలం మచ్చు కు మాత్రమే. మండలంతో పాటు చొప్పదండి పట్టణంలో వేలకు పైగా ఓటర్ల వయస్సును 123గా నమోదైంది. ఉన్నతాధికారులు ఈ లోపాలను రెండు రోజులలో సరిచేయాలని హుకుం జారీ చేయడంతో వందల కొలది ఎలా చేయడమని, బిఎల్‌ఓలు తలలు పట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ జక్కని నరేందర్‌ను వివరణ కోరగా సాఫ్ట్‌వేర్ లో సాంకేతిక లోపాల వల్ల సమస్య ఉత్పన్నమైందని వాటిని సరిచేసినామని ఈనెల 6 న విడుదల చేసే జాబితాలో తప్పిదం లేకుండా సరియైన జాబితా వస్తుందని తెలిపారు. ఎన్నికల ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అధికారులు, సిబ్బందిలో క్రీడలు ఉత్సాహాన్ని నింపుతాయి

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- మూడు రోజుల పాటు హోరాహోరిగా సాగిన సిరిసిల్ల పోలీస్ ప్రీమియం క్రికెట్ లీగ్
- ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన డిజి బ్రేవ్ సోల్జియర్స్




**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** నిరంతరం విధి నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి క్రీడలు ఉల్లాసాన్ని, ఉత్సాహన్ని నింపుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో స్థానిక మైదానంలో గత మూడు రోజులుగా పోలీస్ ప్రీమియం క్రికెట్ లీగ్ పోటీలు హోరాహోరిగా సాగాయి. గురువారం డిజి బ్రేవ్ సోల్జియర్స్, సిరిసిల్ల స్ట్రైకర్స్ టీమ్ జట్టుపై విజయం సాదించింది డిజి బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ నిర్ణీత 12 ఓవర్లలో 74 పరుగులు చేసి అలౌట్ కాగా సిరిసిల్ల స్ట్రైకర్స్ టీమ్ 12 ఓవర్లలో 74 పరుగులు చేయగా మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతరం సూపర్ ఓవర్‌లో డిజి బ్రేవ్ సోల్జియర్స్ జట్టు ఆరు బంతుల్లో 14 పరుగులు చేయగా సిరిసిల్ల సోల్జియర్స్ టీమ్ ఆరు బంతుల్లో 14 బంతుల్లో 14 పరుగులు చేయడంతో డ్రా తీయగా టాస్ రూపంలో డిజి బ్రేవ్ సోల్జియర్స్ టీమ్‌ను విజేతగా నిలించింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ విన్నర్, రన్నర్ టీమ్ సభ్యులను అభినందించి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సర్కిల్ వారిగా, ఆర్‌హెడ్ క్వార్టర్, అన్ని విదాలుగా కలుపుకొని 8 టీములు సిరిసిల్ల పోలీస్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయని తెలిపారు. ఆటలో గెలుపోటములు సహజమని గేమ్ స్పిరిట్‌తో క్రీడలు ఆడలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర ధృడత్వంకు మేలు చేస్తాయని తెలిపారు. సమయం దొరికినపుడు అధికారులు, సిబ్బంది వ్యాయమం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలో సిరిసిల్ల పోలీస్ ప్రీమియం లీగ్ సీజన్ 01 టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐలు రఘుపతి, అనిల్ కుమార్, శశిదర్ రెడ్డి, ఆర్ఐలు మదుకర్, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని డివిజన్‌లో అవిశ్వాసాల జోరు

- బిఆర్ఎస్ నాయకులకు తప్పని పదవీగండం
- రెండు సింగిల్‌విండో చైర్మన్లపైన, మున్సిపల్ చైర్‌పర్సన్‌పైన అవిశ్వాసం నోటీసులు

**మంథని - ప్రభాతవార్త:** రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోపునే మంథని డివిజన్‌లోని బిఆర్ఎస్ అదీనంలో ఉన్న వివిధ సింగిల్‌విండో చైర్మన్లపైన మున్సిపల్ చైర్మన్‌పైన అవిశ్వాసాలు ప్రవేశపెట్టారు. మంథని డివిజన్‌లోని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌పైన అదేవిధంగా ముత్తారం సింగిల్‌విండో చైర్మన గుజ్జుల రాజిరెడ్డిపైన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పైన అవిశ్వాసాన్ని ప్రకటిస్తు సింగిల్‌విండో డైరక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసులు ఉన్నతాధికారులకు అందించారు. మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పైన 9మంది డైరక్టర్లు రావికంటి సతీష్ ఆధ్వర్యంలో జిల్లా సహకార అధికారికి అవిశ్వాసం నోటీసు అందించారు. ఇక్కడ 13మంది డైరక్టర్లు ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే కాంగ్రెస్ పార్టీ డైరక్టర్లు ఉన్నారు అదేవిధంగా ముత్తారం సింగిల్‌విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పైన డైరక్టర్లు అవిశ్వాసాన్ని ప్రకటించారు. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీకి చెందిన డైరక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి చైర్మన్ రాజిరెడ్డిపైన అవిశ్వాస నోటీసు అందించారు. తాజాగా గురువారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పైన అవిశ్వాసాని న్ప్రకటిస్తూ 9మంది కౌని ్సలర్లు జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కి అవిశ్వాసం నోటీసు అందించారు. మంథని మున్సిపాలిటీలో 13మంది కౌన్సిలర్లకు గాను 11మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. వీరిలో 7గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మున్సిపల్ చైర్మన్‌పైన అవిశ్వాసాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం పెట్టేవిధంగా సంఖ్యాబలం లేకపోయినను బిఆర్ఎస్ పార్టీ వారితోనే వారి చైర్మన్లపైన అవిశ్వాసం పెట్టేవిధంగా చేయటంతో కాంగ్రెస్ అధిష్టానం సఫలీకృతమైంది.



# జాతీయ స్థాయి లీడ్ ఐఐటీ నీట్ ఫౌండేషన్‌లో అచీవర్స్ విద్యార్థులు పతకాల పంట




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతి రాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలచు చెందిన విద్యార్థులు ఈనెలలో జాతీయస్థాయిలో జరిగినటువంటి లీడ్ ఐఐటి, నీట్ ఫౌండేషన్ ఎంఓవై పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి జాతీయస్థాయిలో బంగారు పతకాలు, జ్ఞాపికలు సాధించడం జరిగింది. బంగారు పతకాలు సాధించిన విద్యార్థుల పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మెడల్స్ బహుకరించి, అభినందించారు. పతకాలు సాధించిన వారిలో ఎస్.మేఘన ప్రదీప్తి 9వ తరగతి, ఎం.ఐశ్వర్య 8వ తరగతి, ఎస్.ప్రణీత్ సిద్ధార్థ్ 7వ తరగతి, పి.శ్రీనిధి 6వ తరగతి, కె.అవినాష్ 6వ తరగతి ఉన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో ఐఐటీ, నీట్ ఫౌండేషన్‌లో ఉన్నత ప్రమాణాలతో విద్యను నేర్పించడానికి గత సంవత్సరం నుండి లీడ్ వారి భాగస్వామ్యంతో తరగతులు ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా జరిగినటువంటి పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పతకాలు సాధించడం ఎంతో హర్షించదగినదని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. ఉన్నత ప్రమాణాలలో జాతీయ స్థాయిలో పోటీని అనుసరించి నాణ్యమైన ఐఐటీ, నీట్ ఫౌండేషన్ విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# లైవ్ సర్జరీ వర్క్ షాప్స్

## - 9వ తెలంగాణ రాష్ట్ర అర్థోపెడిక్ వైద్యుల సదస్సు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో మొట్టమొదటి సారిగా జరుగుతున్న 9వ తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల సదస్సులో భాగంగా కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్, చల్మెడ ఆనందరావు వైద్య కళాశాల, ప్రతిమ వైద్య కళాశాల, హోటల్ శ్వేత కాన్ఫరెన్స్ హాల్‌లలో పలు అంశాలపై లైవ్ సర్జరీ వర్క్ షాప్స్ నిర్వహించారు. మొదటి రోజున రెనే హాస్పిటల్‌లో చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి ఆధ్వర్యంలో అర్త్రోస్కోపీ, టోటల్ హిప్ రీప్లేస్మెంట్ సర్జరీ రెండు లైవ్ సర్జరీ ప్రోగ్రామ్స్ చేశారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ టి.కరుణాకర్ రావు, రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఫౌండర్ డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంటి మార్పిడి ఆపరేషన్, ఆర్త్రోస్కోపి ఆపరేషన్‌లు, లైవ్ సర్జరీ ప్రోగ్రామ్స్ ద్వారా ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీ జరుగుతుండగా కాన్ఫరెన్స్ హాలులో ఆర్థోపెడిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు లైవ్ ప్రోగ్రాం ద్వారా ప్రొఫెసర్లు వివరించారు. చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో ఎండోస్కోపీక్ స్పైన్ లైవ్ సర్జరీ, ప్రతిమ వైద్య కళాశాలలో రోబోటిక్ ద్వారా మోకాలు కీలు మార్పిడి విధానం, హోటల్ శ్వేత కాన్ఫరెన్స్ హాల్ లో పెల్వి ఎసిటాబులం సర్జరీ వర్క్ షాప్‌లు నిర్వహించారు.

# ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి టగ్ ఆఫ్ వార్ ఛాంపియన్షిప్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి టగ్ ఆఫ్ వార్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా గురువారం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కరీంనగర్ జిల్లా మానకొండూరులోని చెంజర్లలో నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ జోనల్ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి స్మరణి, వి.ఆర్యన్ 9వ తరగతి, అసమాన ప్రతిభను కనబర్చడమే కాకుండా ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచులు ఆందోళన చెందవద్దు

**- ప్రతి పైసా బకాయి ప్రభుత్వం చెల్లిస్తుంది**
**- సోనియాగాంధీ రూపొందించిన జాతీయ ఉపాధి హామీ పథకం**
**- కూలీలకు వరంగా మారింది - తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సన్మానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల అర్బన్ మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ పదవికాలం ముగియడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులను గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో శాలువాతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ కొనుగోలు చేయాలని సూచన చేసి,నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామ పంచాయతీపై ఆర్థిక భారం మోపింది.మిషన్ భగీరథ నీరు తాగేందుకు అనుకూలంగా లేకపోవడంత తాగునీరు కోసం డబ్బా నీరు కొనుగోలు చేసుకొని తాగుతున్నారని అన్నారు.భారత ప్రధాని రాజీవ్ 73,74 రాజ్యాంగ సవరణలతో స్థానిక సంస్థలను బలోపేతం చేశారు.సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంతో పాటు నేరుగా డిల్లీ నుండి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని రాజ్యాంగంలో పొందుపర్చడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి నేరుగా నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు.పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తేనే ఆశించిన గాంధీజి కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమన్నారు.గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు,డంపింగ్ యార్డు,హరితహారం,గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు,పాఠశాలల్లో గదుల నిర్మాణం,సిసి రోడ్లు,మురికి కాలువల నిర్మాణం వంటి పథకాలను జాతీయ ఉపాధి హామీ నిధులే ఆధారమయ్యాయి.రావాల్సిన బకాయిలు వస్తమో రావో అని సర్పంచులు ఆందోళన చెందవద్దు.పంచాయతీలకు రావాల్సిన ప్రతి పైసా బకాయి చెల్లించే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.గ్రామ పంచాయతీల రిజర్వేషన్లపై మార్పు చేయడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు జాప్యం జరుగుతోందని అన్నారు.సోనియాగాంధీ రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ నిరుపేద కూలీలకు వరంగా మారిందన్నారు. వ్యవసాయ కూలీలకు పనిలేని సమయంలో ఉపాధి హామీ పథకంతో ఉపాధి భద్రత కల్పించారన్నారు.కాంగ్రెస్ పాలనలో ఊరూరా తారు రోడ్డు వేసినం.అవసరమైన చోట బైపాస్ రోడ్డు వేసినం.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో ఉందని,అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు మంజూరు చేస్తామని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.మాస్టర్‌ప్లాన్‌లో ఆందోళన చెందిన ప్రజలకు భరోసా ఇస్తున్నా జగిత్యాల పరిసర గ్రామాలకు సంబంధం లేకుండా జగిత్యాల పట్టణానికి మాత్రమే మాస్టర్ ప్లాన్ పరిమితం చేస్తామని హామీ ఇచ్చారు.తిమ్మాపూర్‌లో సశ్మాన వాటిక నిర్మాణం పూర్తిచేస్తామన్నారు.ఎస్సీ కమ్యూనిటీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంతో పాటు,మురికికాలువలు,సిసిరోడ్లు ప్రధాన్య క్రమంలో నిధులు మంజూరు చేస్తామన్నారు.ఫిల్టర్ బెడ్స్‌తో కాంగ్రెస్ పాలనలో ఏర్పాటు చేసి,తాగునీరు అందించామని గుర్తు చేశారు.జగిత్యాల నియోజకవర్గంలో నిరుపయోగంగా మారిన ఫిల్టర్ బెడ్లు వినియోగంలోకి తీసుకువచ్చేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ఉగాది నాటిని ఫిల్టర్ బెడ్స్ ద్వారా శుద్ధి చేసిన నీటిని అందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కట్టుబడి ఉందని,ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అమలు చేస్తోందని అన్నారు.త్వరలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని,పెన్షన్ రూ.4000 లకు పెంచామని,ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు.పెళ్లి సాయం కింద రూ.1 లక్షకు అదనంగా తులం బంగారం ఇవ్వాలనే ఆలోచనే తనదేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.8 లక్షలు మంజూరు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.

# కరీంనగర్ వార్త

## సర్పంచుల ఆవేదన, గోడు వినలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- గత టీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌ల జీవితాలతో ఆడుకకుంది**
**- పదవి కాలం ముగిసిన చేసిన పనులకు నేటికీ బిల్లులు రాలేని దుస్థితి**
**- బీజేపీ కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సర్పంచుల ఆవేదన, గోడును రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వినలేని స్థితిలో ఉందని, సర్పంచుల పదవీకాలం ముగియడంతో సమస్యలను పరిష్కరించకుండా, తిరిగి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులను నియమించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. గురువారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. గత కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు. గత ప్రభుత్వం సర్పంచులతో వివిధ రకాల పనులు చేయించుకొని, బిల్లులు చెల్లించకుండా నోట్లో మట్టి కొట్టిందన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లుల సమస్యను పరిష్కరించకుండా తమకు పట్టదు అన్నట్టుగా వ్యవహరించి, సర్పంచుల పదవీకాలం పూర్తి కాగానే ప్రత్యేక అధికారులను నియమించి వాళ్ల సమస్యను గాలికి వదిలేసిందన్నారు. బిల్లులు చెల్లించండి సర్పంచులుగా మమ్ములను కొనసాగించండని వారంతా గగ్గోలు పెడుతన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టనట్టుగా వ్యవహరించి, ప్రత్యేక అధికారులతో గ్రామపంచాయతీ పాలనను కొనసాగించడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించి సర్పంచులు అందరిని ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రగతి పథంలో నడిపించే బడ్జెట్

**- బీజేపీ సీనియర్ నాయకులు పి.సుగుణాకర్ రావు**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** గత బడ్జెట్‌లో యోజన అనుసారంగా మౌలిక వసతుల కల్పన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి లక్ష్యంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బీజేపీ సీనియర్ నాయకులు పి.సుగుణాకర్ రావు అన్నారు. పేదల, రైతు సంక్షేమము మౌలిక వసతులైన రోడ్డు, రైల్వే, ఇతర గ్రామీణ మౌలిక అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని, సోలార్ ఎనర్జీని సబ్సిడీల ద్వారా ప్రోత్సహించి ప్రతి కుటుంబానికి కరెంట్ బిల్లుల నుండి ఉపశమనం కల్పించచే బడ్జెట్ అని, సంక్షేమం అభివృద్ధి రెండింటిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన బడ్జెట్ అని, దేశాభివృద్ధి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇచ్చిన బడ్జెట్ అభినందనీయమని అన్నారు.

## అన్ని వర్గాలకు మేలు చేసేలా మధ్యంతర బడ్జెట్

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాఎస్ లక్ష్యంగా పనిచేస్తుందని, ఆ దిశగానే కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అన్ని వర్గాలకు మేలు చేసేలా మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. 7 లక్షల వరకు నో టాక్స్ వల్ల మధ్యతరగతి ప్రజలకు భాఊర ఊరట లభించిందన్నారు. ఆదాయంపై పన్ను మినహాయింపు, కార్పొరేట్ టాక్స్‌ను 30 నుండి 22 శాతానికి తగ్గింపు చేయడం శుభపరిణామన్నారు. మొత్తం 47.66 లక్షల కోట్ల మధ్యంతర బడ్జెట్‌తో భారత దేశ అభివృద్ధికి ఊతమిచ్చేలా ఉందన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుకెళ్లాలి.. ఐసిడిఎస్ సూపర్ వైజర్ తిరుమల



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుకు నడవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల అన్నారు. గురువారం పట్టణంలోని మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మహిళలు ఎదుర్కొనే సమస్యలకు కృంగిపోకుండా మహిళల కోసం పనిచేసే సఖి 181 సెంటర్ యొక్క సేవలు, తప్పనిసరి వివాహ నమోదు చట్టం (2002), జెండర్ ఈ క్వాలిటీ, అంగన్వాడీ సెంటర్ సేవలను వివరించారు. సోషల్ మీడియా లాభానష్టాలపై తెలిపారు. ఆర్థిక అక్షరాస్యతపై మహిళలు బిజినెస్ చేయాలనే ఆలోచన కలిగి ఉండి, ఆర్థిక స్తోమత లేకక వెనుకంజ వేసే మహిళలకు వి హబ్ ద్వారా కావాల్సిన సహాయం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ శైలజ, ఫైనాన్షియల్ లిటరిసి కె రోహిణి, సిఎల్ ఆర్పిలు రమ, స్వరూప, ఆర్పిలు, అంగన్వాడీ టీచర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

## గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్స్‌ల నియామకం



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని గ్రామ సర్పంచ్‌ల పదవికాలం జనవరి 31తో ముగియడంతో ఫిబ్రవరి 1 నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. అందులో భాగంగా అంబాల లక్ష్మారెడ్డి మండల వ్యవసాయ అధికారి, భీంపల్లి పి. శోభారాణి డిప్యూటి తహశీల్దార్, దేశరాజ్‌పల్లి టి. మధులిక హార్టికల్చర్ అధికారి, గోపాల్‌పూర్ ఎ. వేణు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, గూడూరు పి. మాధవి తహశీల్దార్, గుండేడు ఈ. రామ్ కిషన్ రాజు మండల వ్యవసాయ అధికారి, కమలాపూర్ జి. బాబు ఎంపిడివో, కానిపర్తి జి. బాబు ఎంపిడివో, కన్నూర్ ఈ. రామకిషన్ రాజు మండల విద్యా అధికారి సి, కొత్తపల్లి ఈ. రామకిషన్ రాజు, మండల విద్యాశాఖాధికారి సి. లక్ష్మీపూర్ పి. మాధవి తహశీల్దార్, ఏఈపిఆర్ కె. మధు మాదన్నపేట, మర్రిపల్లి జి. విమల మండల పంచాయతీ అధికారి సి, మర్రిపల్లిగూడెం ఎ. బాలకృష్ణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సి, నేరెళ్ళ పి. మాధవి తహశీల్దార్, పంగిడిపల్లి పి. శోభారాణి డిప్యూటి తహశీల్దార్, శంభునిపల్లి జి. బాబు ఎంపిడివో, శనిగరం కె. మధు ఏఈపిఆర్, శ్రీరాములపల్లి జె. లక్ష్మారెడ్డి మండల వ్యవసాయ అధికారి సి, ఉప్పల్ ఎ. వేణు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సి, ఉప్పలపల్లి జి. విమల మండల పంచాయతీ అధికారి సి, వంగపల్లి జి. విమల మండల పంచాయతీ అధికారి సి, వెంకటేశ్వరపల్లి వి. విక్రమ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సి లను నియమించినట్లు ఎంపిడివో బాబు తెలిపారు.

## విద్యార్థులు రాబోయే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కమలాపూర్, ప్రభాత వార్త:** విద్యార్థులు రాబోయే పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో రామ్ కిషన్ రాజు పేర్కొన్నారు. గురువారం కమలాపూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు ఆధ్వర్యంలో హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు పదవ తరగతి విద్యార్థులకు విజిఎస్ స్టడీ మెటీరియల్స్, పెన్నులు, బిస్కెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఇచ్చిన స్టడీ మెటీరియల్స్‌ని ప్రతిరోజు చదివి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిరంతరం కృషి చేసి రాబోయే పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. మన సుఖమే కాకుండా పరుల సుఖం కూడా చూడాలని ముందుకు వచ్చిన హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్, చిన్ననాటి ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండర్ రామకృష్ణ ద్వారా వీటిని అందించినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ కె. శ్రీధర్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌పి రంగనాథ్, ఎండి. అబ్దుల్లా, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌యుపిపి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు సుభాష్, శ్రీనివాస్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో కరీంనగర్ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మేధా 2 కె 24 కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీలో అక్షయ బీకాం మూడవ సంవత్సరం సెకండ్ ప్రైజ్, పెయింటింగ్ లో మమత బీకాం రెండవ సంవత్సరం, బెస్ట్ క్యాంపస్ అంబాసిడర్ గా రుచిత బీకాం మొదటి సంవత్సరం, స్టార్ ఆఫ్ మేధా ప్రిలిమ్స్ లో అనూష ఎంపిసిఎస్ మొదటి సంవత్సరం లకు బహుమతులను కళాశాల యాజమాన్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, అధ్యాపక బృందం పల్లవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన నివేశన స్థలాల పట్టాలకు భూమి కేటాయించాలని తహశీల్దార్ కు వినతి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** అర్హులైన పేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు వెంటనే భూమి కేటాయించాలని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నివేశన స్థలాలకు పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులందరికి భూమి కేటాయించాలని జమ్మికుంట తహశీల్దార్ రజని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మాట్లాడుతూ సైదాబాద్ గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 234 లో గతంలో సైదాబాద్ గ్రామ ప్రజలకు పట్టాలు పంపిణీ చేశారని అన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల భూమి కేటాయింపు జాప్యం కావడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత మూడు నెలల క్రితం భూమి కేటాయింపు పత్రాలు ఇచ్చినప్పటికి కూడా మోక్షం లేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అర్హులైన పేద ప్రజలకు ఇచ్చిన పట్టాలకు భూమి కేటాయించాలని వారు కోరారు. గత ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని ఈ ప్రభుత్వం కూడా పేదల పక్షాన నిలవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, సైదాబాద్ మాజీ సర్పంచ్ పుప్పాల రాజారామ్, ఉప సర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు అరవింద్, సతీష్, మనోహార్, శాంత, లక్ష్మి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురువారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేశాను.. వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ రమేష్



**వీణవంక, ప్రభాత వార్త:** గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధికి చేశానని సర్పంచ్ రమేష్ అన్నారు. గురువారం వీణవంక మండలంలోని కనపర్తి గ్రామపంచాయతీ పాలకవర్గం పదవికాలం ముగియడంతో గ్రామస్తులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు నా మీద ఉన్న నమ్మకంతో 5 సంవత్సరాలు సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని, వారి రుణం తీర్చుకోవడం కోసం శక్తివంచన లేకుండా ప్రజలు, పాలకవర్గ సలహా మేరకు 75 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశానని, రాబోయే కాలంలో ప్రత్యేకాధికారుల పాలన ప్రజల మన్ననలు పొందే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మోరే కుమారస్వామి, మాజీ సర్పంచులు శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డితో పాటు పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, వైకుంఠదామాన్ని గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, గ్రామ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఐదు సంవత్సరాల పాటు గ్రామ అభివృద్ధిలో మాకు సహాయ సహకారాలు అందించిన, సహకరించిన అధికారులకు, పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే





తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఫేర్వెల్ డే వేడుకలను సిరిసిల్లలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ అండ్ కరీంనగర్ ఆర్‌సిఓ డిఎస్.వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజనీ, వైస్ ప్రిన్సిపాల్ సుధాసింధు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం




తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సర్పంచ్ మాట్ల మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని అన్నారు. గ్రంథాలయంలో విలువైన పుస్తకాలను ఉంచుతామని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని, మేధాశక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు ఉద్యోగ రీత్యా మంచి స్థాయిలో ఉండి, గ్రంథాలయానికు కావాల్సిన విలువైన పుస్తకాలను, సామాగ్రిని అందివ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి, రాజిరెడ్డి, అబ్బాడి తిరుపతి రెడ్డి, కందుకూరి గణేష్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

చందుర్తి, ప్రభాతవార్త.

సర్పంచ్‌ల పదవీ కాలం గురువారంతో ముగియగా, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చందుర్తి, రామన్నపేట గ్రామ పంచాయతీలకు ఎంపిడిఓ రవీందర్, తిమ్మాపూర్‌కు ఆర్అండ్‌బి డిఈ శాంతయ్య, బండపల్లి, కిష్టంపేటకు తహశీల్దార్ శ్రీనివాస్, మల్యాల, కట్టలింగంపేటకు ఎంపిఓ ప్రదీప్, అనంతపల్లె, మూడపల్లికి వ్యవసాయాధికారి దుర్గరాజు, సనుగుల, దేవుని తండాకు పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, కొత్తపేట, లింగంపేటకు మిషన్ భగీరథ డిఈ శ్రీనివాస్, నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లెకు కో ఆపరేట్ అసిస్టెంట్ రిజిస్టర్ రాజేంద్ర ప్రసాద్, జోగాపూర్, రామారావుపల్లెకు డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, మర్రిగడ్డకు మిషన్ భగీరథ ఏఈ రవి శంకర్, ఎన్గల్‌కు మిషన్ భగీరథ ఎఈ రవి శంకర్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అభివృద్ధి పథంలో గ్రామాలు - జడ్పి చైర్ పర్సన్

చందుర్తి, ప్రభాతవార్త.

గ్రామాలు అభివృద్ధిలో పయనిస్తున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి అన్నారు. చందుర్తి మండలంలోని మూడపల్లి గ్రామంలో పల్లె దావఖాన, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలో డైనింగ్ హాల్, మర్రిగడ్డ గ్రామంలో రైతు వేదిక, పల్లె దావఖాన, సనుగుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్‌ను గురువారం ఆమె ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె సీమల అభివృద్ధి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పల్లెల్లో ప్రకృతి వనాలు, పల్లె దవఖానాలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్‌లు, రైతు వేదికలు, నూతన గ్రామ పంచాయతీలు నిర్మించి, పల్లెలను అభివృద్ధి బాటల తీసుకు వెళ్లాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్‌లు చిలుక అంజిబాబు, నేతికుంట జలపతి, లింగంపల్లి కరుణాకర్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఎంపిటిసి మ్యాకల గణేష్, ఎంపిడిఓ రవీందర్, ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య, సూపర్ వైజర్ శంకరమ్మ, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు పటేల్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం పోతుగల్ మున్నూరు కాపు పటేల్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఆది లక్ష్మణ్, కోశాధికారిగాజిల్లాల బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిల్లెల్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా జిల్లా ముత్యం, వరి ప్రతాప్, తోట ధర్మేందర్, ముచ్చర్ల నరేష్‌లను ఎన్నుకున్నారు.

## గ్రామ పంచాయతీ పాలక వర్గానికి సన్మానం



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మోహినికుంట గ్రామంలో ఐదేళ్ల పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న పాలకవర్గానికి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కల్వకుంట్ల వనజ, ఉప సర్పంచ్ నారాయణోజు సంధ్యను గురువారం ఘనంగా సత్కరించారు. వారికి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ౼ వార్డు మెంబర్లు నారాయణోజు వనజ, జంపల్లి ఈశ్వరీ, కుందేన రాజేశ్వరీ, రాజం లక్ష్మి, శీలం సంతోష, పల్లాటి భూదేవి, మెరుగు పుష్పలను కూడా సత్కరించారు. మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్, గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు నారాయణోజు సతీష్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు లింగారెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ఆత్మీయ సత్కారం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి సర్పంచ్ గనప శివ జ్యోతి గ్రామ




పంచాయతీ పాలక వర్గం బాధ్యతలు ముగిసిన సందర్భంగా పాలక వర్గానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు పాలక వర్గాన్ని శాలువాలతో సన్మానించి, మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మండేపల్లి గ్రామానికి అవార్డు రావడంలో సహాయ, సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామం అభివృద్ధి విషయంలో అన్ని విధాల సహాయ, సహకారాలు అందించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఉప సర్పంచ్ ధర్మారెడ్డి నాగరాజు, వార్డు మెంబర్‌లు నక్క బబిత, పెద్ది లత, పన్యాల లత, దుబ్బాక లత, పెద్ది రఘు, లింగంపల్లి స్వరూప, గుర్రం వేణు, గుర్రం నవీన్, పసుల శేఖర్, తంగళ్ళపల్లి మహేష్, కో ఆప్షన్ మెంబర్స్ కదారి రామయ్య, రాగిపల్లి బాపు రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రవి, కార్యదర్శి రఘు, లచ్చిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## గడప, గడపకు అయోధ్య రాముని ఫొటోలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, అయోధ్య రాముని ఫొటోలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట జరిగిందని అన్నారు. ప్రతి ఇంట్లో అయోధ్య రాముని ఫొటోలు ఉండాలన్న ఉద్దేశ్యంతో బండి సంజయ్ చొరవతో మండల వ్యాప్తంగా అయోధ్య రాముని ఫొటోలు త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అయోధ్య రాముని దేవాలయ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న దేశ ప్రజల కలను సాకారం చేసిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం



ముత్తారం, ప్రభాతవార్త.

సర్పంచ్ పదవీ కాలం ముగియడంతో ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్‌ను ఖమ్మంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి, ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఖమ్మంపల్లి గ్రామంలో ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్, చంద్రు నాయక్, కొమురయ్య, శ్రీనివాస్, నరేష్, ప్రసుమతి, పూర్ణ చందర్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముని ఫొటో

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ఇంటింటికి అయోధ్య శ్రీరాముని ఫొటో ప్రేమ్‌లను బిజెపి జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి బాద నరేష్ అందజేశారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం పూర్తయిన సందర్భంగా ముస్తాబాద్ మండలంలోని చీకోడ్ గ్రామంలో అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన రాముల వారి ఫొటో ప్రేమ్‌లను గ్రామంలో ఇంటింటికి ఆయన గురువారం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చిట్టబోయిన అరుణ్ కుమార్, బోయ మహేందర్, సోమరపేట స్వామి, రాగి బిక్షపతి, కరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, రాజ్యం తదితరులున్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

వేములవాడ, ప్రభాతవార్త.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలని వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ పెట్టుకొని ప్రయాణించిన వారికి గులాబీ పువ్వులు అందించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన వారికి జరిమానాలు విధించారు. వాహన తనిఖీల్లో ఎస్ఐ దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటా

### వెల్ది సర్పంచ్ లక్ష్మీసాయికుమార్

### రూ.60లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులు

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

ఐదేళ్ల గ్రామ పాలనలో అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ, పాలకవర్గానికి జీవితకాలం రుణపడి ఉంటానని సర్పంచ్ పదవీకాలం ముగిసినప్పటికీ తమవంతు సేవలను ప్రజలకు అందిసామని వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ అన్నారు. బుధవారం గ్రామంలో సుమారు రూ.60లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ఓపెన్ జిమ్ సెంటర్, ప్రభుత్వ హైస్కూల్ ప్రహరీ గోడ, డైనింగ్‌హాల్, అలాగే ప్రభుత్వ పాఠశాలలో (ఎస్సీ)కిచెన్‌షెడ్, ప్రహరీగోడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సంఘం (మాల)మరమ్మత్తులు, బీసీ కాలనీలో సిసిరోడ్లు, గౌడ సంఘ నూతన భవనం తో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు నాపై నమ్మకంతో ఓటేసీ సర్పంచ్‌గా గెలిపించన ప్రతి ఒక్కరికీ జీవితకాలం రుణపడి ఉంటానని తెలిపారు. ఐదేళ్ల పాలనలో గ్రామంలో ప్రజల సహకారంతో సుమారు రూ.2కోట్ల రూపాయల నిధుల ద్వారా గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఐదేళ్ల పాలనలో అభివృద్ధిలో భాగంగా ప్రజలను ఇబ్బంది కలిగించి ఉంటే పెద్ద మనసుతో



క్షమించాలని కోరారు. అనంతరం సర్పంచ్ పాలకవర్గానికి, జిపి సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ రుద్రవరం పద్మా ప్రభాకర్, ఉపసర్పంచ్ ననుమాల రవీందర్, కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు నగునూరి ఇంద్రప్రసాద్, ననుమాల బాబురావు, వెల్ది గంగారాం, రామ స్వామి, రుద్రవరం కుమార్, కో ఆప్షన్ సభ్యులు గడపల్ల రాజయ్య, ఎడ్ల కనకరెడ్డి, గ్రామ నాయకులు తుమ్మల ఈశ్వర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పప్పు సత్యం, శ్రావణ్‌రెడ్డి, అఖిల్, పరశురాములు, శ్రీకాంత్, గౌడసంఘం అధ్యక్షుడు బత్తిని కనకయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

### బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి అన్నారు. పల్లేకు పోదాం అనే అభియాన్ కార్యక్రమాన్ని పెగడపల్లిలో వివిధ మోర్చాలు, శక్తి కేంద్ర ఇంచార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంగుల కొమురెల్లి మాట్లాడుతూ బూత్ స్థాయిలో నరేంద్ర మోడి సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. ఈ నెల 4 తేది నుండి 11వ తేది వరకు పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి గ్రామానికి ఇంచార్జ్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎంపిటీసీ చింతకింది అనసూర్య, నాయకులు కొత్తూరి బాబు, రవీంధర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, గట్టయ్య, భీమన్న, అంజన్న, నరిసింహారెడ్డి, గంగాధర శ్రీనివాస్, పెంట నరేంధర్, చింతకింది కిషోర్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## పాలకవర్గ సభ్యులకు జివిఆర్ ఘనంగా సన్మానం

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>



మానకొండూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు గురువారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని తెలిపారు. పదవికాలం ముగిసినప్పటికీ ప్రజలకు తనవంతుగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకుడు శాతరాజు యాదగిరి, పిట్టల మధు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

గ్రామ సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం గురువారం ముగిసింది. మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఐదేళ్లపాటు ఎంతో అభివృద్ధికి కృషిచేశారని వారి సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీవనజ్యోతి భీమాయోజన చెక్కు పంపిణీ

<u>గంభీరావుపేట, ప్రభాతవార్త:</u>



గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబానికి ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన చెక్కు నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు గురువారం పంపిణీ చేశారు. జిల్లా సహకార బ్యాంక్ ఆవరణతో ఇట్టి చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజసింగవరం గ్రామానికి చెందిన చెల్ల నరసవ్వ మృతి చెందగా, నామిని అయిన చెల్ల నరసయ్యకు రూ. 2లక్షల చెక్కును ఛైర్మన్ అందచేశారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ముద్దం శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, లింగంయాదవ్‌లతో పాటు పలువురు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న బోజన కార్మికులు ఎజెన్సీ నిర్వహాకుల సమ్మె నోటీస్

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>

ఈ నెల 16న జాయింట్ ప్లాట్ ఫాం ఆప్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు సమ్మెతో పాటు గ్రామీణ బంద్ పాటిస్తామని మధ్యాహ్న బోజన ఎజెన్సీ నిర్వహకులు గురువారం ఎంఈవో కార్యాలయంలో సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసీటియు జిల్లా అధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్, మండల నాయకులు ఉప్పుల రాజు, విలాసాగరపు రమేష్, ఎజెన్సీ నిర్వహకులు తాండ్ర విజయ, ఉప్పారపు పోశవ్వ, ఉయ్యాల అనసూర్య, బోగ శ్రీ లక్ష్మి తదితరులు ఉన్నారు.



## పది విద్యార్థుల గోరుముద్దకు ఆర్థికసహాయం

<u>గంభీరావుపేట, ప్రభాతవార్త:</u>



గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం గోరుముద్దను అందచేశారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన వైద్యులు కొండ అంజనేయులుగౌడ్ ఆర్థికసహాయంతో విద్యార్థులకు గోరుముద్ద అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. తనవంతుగా రూ. 10వేల ఆర్థికసహాయాన్ని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి పదిలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అంజనేయులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలఎల్లయ్య, మాజీ విద్యాకమిటి ఛైర్మన్ రాజు, ఎంపీటీసీ మెర్గు నాగభూషణం, దోమకొండ ఎల్లం, త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ సభ్యులు దేవరాజులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత శాతరాజు యాదగిరికి ఘనంగా సన్మానం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సేవలను గుర్తించి గురువారం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతరాజు యాదగిరి సోషల్‌మీడియా ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్‌కుమార్ గెలుపు కొరకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, సీనియర్ నాయకులు శాంసన్, నెల్లి శంకర్, వార్డు సభ్యులు బొడ రాజశేఖర్, కిరణ్, ఎద్దు సతీష్, దండు రాములు, గడ్డం సంపత్, నాగరాజు, రవి, సందీప్, మహేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్‌కు ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముక్కెర సతీష్‌కు గురువారం గంగిపల్లి గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం ముగిసింది. గ్రామ అభివృద్ధిలో గంగిపల్లి గ్రామానికి చెందిన సతీష్ పార్టీలకు అతీతంగా తనవంతుగా సేవలు అందించారని ఘనంగా సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మాశం సాగర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, చలిగంటి సంతప్, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## రూ.20కోట్ల నిధులు ఇవ్వడం అభినందనీయం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి
- సిఎం, మంత్రి, విప్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న క్షేత్రం అభివృద్ధికి రూ.20కోట్ల నిధులు ఇవ్వడం అభినందనీయం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి అన్నారు. వేములవాడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం పట్ల వేములవాడ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం చేయని విధంగా వేములవాడ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తుందని, వేములవాడ నియోజక వర్గ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో విటీడిఎ సమావేశం ఒక్కసారైనా ఏర్పాటు చేయలేదని, ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో విటిడిఎ మీటింగ్ ఏర్పాటు చేసి, రాజన్న క్షేత్రం అభివృద్ధికి సమావేశం నిర్వహించి, చర్చించడం అభినందనీయమని అన్నారు. దక్షిణ కాశీగా పేరు గాంచిన రాజన్న క్షేత్రంతోపాటు నియోజక వర్గం అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి ఉద్యోగాలు కల్పించని దుర్మార్గమైన పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్‌ఎస్ పార్టీ అని అన్నారు.



మాజీ మంత్రి కెటిఆర్ అధికారం కోల్పోయి,మతి భ్రమంచయి మాటా డుతున్నాడని, మాటలు అదుపులో పెట్టుకొని ఉండాలని హితవు పలికారు. వేములవాడ రోడ్ల విస్తరణ, బ్రిడ్జి నిర్మాణానికి మరో 35 కోట్ల నిధులు విడుదల చేస్తానని చెప్పడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కూరగాయల కొమురయ్య, బిసి సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, నాయకులు కూర దేవయ్య, దాడి మల్లేశం, గంటల ప్రకాష్, షేక్ ఫిరోజ్, సిరిగిరి శ్రీకాంత్, గుర్రం తిరుపతి, సారంపల్లి భాను, తూటు సాయి, గీగురు సాయి తదితరులున్నారు.

## కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రుణ మాఫీ చేసి పేదలపై భారం మోపుతున్నారు

- పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర ప్రభుత్వ పథకాలు
- ఎఐటియుసి డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

2024-25 పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్టుందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పథకాలు పేదల, రైతుల అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు దేశంలో ఉన్న లక్షలాది మంది ఆ సంఘటిత కార్మికులకి అందని ద్రాక్షలాగే బడ్జెట్ అంకెల గారడి పైళ్లకు పేపర్ల అక్షరాలలో మాత్రమే కనిపిస్తుందని, ఇది మాయల మరాఠీ బడ్జెట్ అని ఎఐటియుసి భావిస్తుందని ఎఐటియుసి పెద్దపల్లి డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్ అన్నారు. అంగన్‌వాడీలను, ఆశా వర్కర్లను, మధ్యాహ్న భోజనం, మిడ్డే మిల్స్ వర్కర్స్‌ను, స్కీమ్ వర్కర్స్ అందరినీ రెగ్యూలరైజ్ చేయకపోవడం విచారకరమని అన్నారు. పండించిన రైతుల పంటలకు కనీస మద్దతు ధర, గిట్టుబాటు ధర, రైతులు ఆశించిన మేరకు పెంచకపోవడం



దారుణమని అన్నారు. ఎరువులు, ఫెస్టిసైడ్, పురుగుల మందుల ధరల నియంత్రణలో ఎలాంటి మార్పు లేదని అన్నారు. విద్య, వైద్యం బడ్జెట్లో ఎలాంటి మార్పు లేదని అన్నారు. లక్షల కోట్లు, కార్పొరేట్ శక్తులకు రుణ మాఫీ చేసి, వారి భారాన్ని పేదలపై వేస్తున్నారని, గ్లోబల్ స్కీం పేరుతో దేశ వ్యాప్తంగా మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. జిఎస్‌టి పేరుతో పేదల మధ్య తరగతి జేబులకు చిల్లులు, పూర్తిగా పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి చేసిన అంకెల గారడితో మాయల మరాఠీ 2024-25 బడ్జెట్‌గా ఎఐటియుసి అభివర్ణిస్తుందని అన్నారు.

## సమయ పాలన పాటించని ప్రభుత్వ పాఠశాల టీచర్లపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

భారత విద్యార్థి పెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డిఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న టీచర్లు సరైన సమయ పాలన పాటించకుండా స్కూళ్లకు వస్తూ పోతున్నారని, జిల్లా వ్యాప్తంగా బయో మెట్రిక్ విధానాన్ని అనుసరిస్తున్నారని చెబుతున్న కూడా కేవలం బయో మెట్రిక్ విధానాన్ని తప్పించుకోవడానికి మిషన్లు, రిపేర్ల పేరిట స్కూళ్లలో నుంచి తీసివేస్తున్నారని, సమయ పాలన పాటించకపోవడం వలన పాఠశాలలోనే విద్యార్థులుక్రమశిక్షణ కోల్పోయి మధ్యలోనే చదువును ఆపివేసే పరిస్థితి ఏర్పడుతుందని, దీని ద్వారా డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలపై మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే టీచర్లు ఇష్టారీతిన సమయ పాలన పాటించకుండా



ప్రభుత్వ పాఠశాల అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని, కావున సమయ పాలన పాటించని టీచర్లపై, పాఠశాలలపై పర్యవేక్షణ చేయని మండల విద్యాధికారులపై సరైన పద్ధతిలో చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, నాయకులు సిద్ధార్థ్, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత గంజాయి కేసులో నలుగురు రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండల పరిధిలో నిషేధిత గంజాయిని కలిగిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... నంబంపల్లికి చెందిన సాయి కుమార్, చింతల్‌టానాకు చెందిన ప్రేమ్‌కుమార్, చీర్లవంచకు చెందిన రాజ్‌కుమార్, అనుపురంకు చెందిన రమేష్ అనే వ్యక్తులు నిషేధిత గంజాయి కలిగి ఉండి, వేములవాడ రూరల్ మండలం పరిధిలో ఎస్ఐ మారుతి, సిబ్బందికి పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సిఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిస అయి జీవితంనాశనం చేసుకోవద్దని, యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని, దానిని అనవసరంగా వృథా చేసుకోవద్దని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చటంలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని, గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసు వారికి తెలుపాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం లబ్ధి పొందడానికి బడ్జెట్

- జీఎస్టీ పెంపుతో మధ్య తరగతి కుటుంబాలపై పెను భారం
- పేదలకు అందని పథకాలు - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త. 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వచ్చే ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందే విధంగా ఉందని, ఈ బడ్జెట్ వల్ల సామాన్య ప్రజలకు గానీ, దేశ వ్యాప్తంగా ఉన్న చిరుద్యోగులకు గానీ ఎలాంటి ప్రయోజనం లేదని సిపిఐ జిల్లాకార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. దేశంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, అసంఘటిత కార్మికులు, అర్ధాకలితో అలమటిస్తుంటే కనీసం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని కేంద్ర ప్రభుత్వంపై



దుయ్యబట్టారు. ఇది అక్షరాల అంకెల గారడి బడ్జెట్ అని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గ్లోబల్ స్కీం పేరుతో దేశ వ్యాప్తంగామౌళిక వసతులను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, జీఎస్టీ పెంపుతో మధ్య తరగతి కుటుంబాల జీవన పరిస్థితి అధోగతి అయిందని, ఇప్పటికైనా ఈ బడ్జెట్ సవరించాలని డిమాండ్ చేశారు.

## రహదారులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ-కోరుట్ల ప్రధాన ఆర్అండ్‌బి రహదారిని రాష్ట్ర క్వాలిటీ కంట్రోలింగ్ చీఫ్ ఇంజనీర్ సతీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్, సహాయ, ఇంజనీరింగ్ రవి తదితరులు గురువారం పరిశీలించారు. వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారికి మెయింటెనెన్స్ కింద మార్చి నెలలో మరమ్మత్తులు చేపట్టగా రాష్ట్ర క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు రహదారిని పరిశీలించి, శాంపిల్స్‌ను సేకరించారు. అలాగే రోడ్డు కొలతలను కూడా తీశారు. జిల్లాలో కొదురుపాక, ఎల్లారెడ్డిపేట, అల్మాస్‌పూర్, చందుర్తి, రుద్రంగి రహదారులను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోలింగ్ అధికారుల వెంట ఆర్అండ్‌బి ఈఈ శ్యాంసుందర్, డిఈ శాంతయ్య, ఏఈ సతీష్ ఉన్నారు.



## ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో నిరుద్యోగ యువతులకు ఉచిత టైలరింగ్ శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా నాగారం సెంటర్‌లో ఉచితంగా మహిళలకు, యువతులకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో శిక్షణ తీసుకునే వారికి ఉచిత భోజన వసతి, హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని, సుమారు 3 నెలల పాటు శిక్షణ కాలం ఉంటుందని, ఉత్సాహం ఉన్న వారు తమ పేర్లు నమోదు చేయాలని, మరిన్ని వివరాలకు 9440806506ను సంప్రదించాలని పేర్కొన్నారు.



# బలవీరహనుమాన్ దేవాలయంలో నేటినుండి సుందరాకాండ పారాయణం

– ఘనంగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ బలవీరహనుమాన్ దేవాలయంలో నేటి నుండి ఈనెల 4వ తేదీవరకు సుందరాకాండ పారాయణ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహజంచనున్నారు. ఈ సుందరాకాండ పారాయణంతో పాటు మన్యూసూక్త జపము, అష్టోత్తర శత కలశ కార్యక్రమం శాస్త్రోక్తకంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం 8.35నిముషాలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహ వచనం, మాతృక అఖండ దీపారాధన, రిత్విక్ వరణము, దేవతాస్థాపనము, పారాయణ జపము, అగ్ని స్థాపనము, హారతి, మంత్రపుష్పం మొదలగు కార్యాక్రమాలు ఉంటాయని అదేవిధంగా 3వ తేదీ ఉదయం 8.35నిముషాల నుండి సాయంత్రం 5.30గంటల వరకు జపము, పారాయణము, హవనం, కలశస్థాపన, హారతి, మంత్రపుష్పం కార్యాక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. చివరిరోజైన 4వ తేదిన ఉదయం నుండి సాయంత్రం వరకు



దేవతా పూజ, మూల మంత్రహవనం, పూర్ణాహుతి, మహాఅన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మంథని వేదబ్రాహ్మణులు నల్లగొండ మదనగోపాల శర్మ, దుద్దిళ్ల మారుతిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని నిర్వాకులు భలవీరహనుమాన్ దేవాలయం కమిటి పర్వవేన మోహన్‌యాదవ్, ఒడేలు యాదవ్, రాజయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సతీష్ యాదవ్ తెలిపారు.

# గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లుగా గెజిటెడ్ అధికారులు

-- నాన్ గెజిటెడ్ అధికారుల తొలగింపు

-- మారిన స్పెషల్ ఆఫీసర్ల జాబితా

మల్యాల, ప్రభాత వార్త:

ఈనెల 2 నుండి ప్రభుత్వం గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగించేందుకు నియమించిన జాబితాలో మార్పులు చోటుచేసుకున్నాయి. మొదట గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులతో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌లుగా నియమిస్తూ జాబితా రూపొందించగా గురువారం సాయంత్రం ఆగమేఘాల మీద జాబితాలలో మార్పులు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మల్యాల మండలంలో కేవలం గెజిటెడ్ అధికారి హోదా గల అధికారులే పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది. గెజిటెడ్ అధికారుల సంఖ్య తక్కువ ఉండడం వల్ల ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామ పంచాయతీల బాధ్యతలను కూడా అప్పగించడం విశేషం... మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ కి జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహిస్తారు. మేడంపల్లి, గొర్రెగుండం, బల్వంతపూర్ పంచాయతీలకు పంచాయతీ అధికారి వాసవి, పోతారం, నూకపల్లి పంచాయతీలకు మండల ఇంజనీరింగ్ అధికారి జ్ఞానేశ్వర్, రామన్నపేట పంచాయతీకి తహశీల్దార్ మునీందర్, తక్కలపల్లి, రాజారం పంచాయతీలకు విద్యాధికారి శ్రీనివాస్, రాంపూర్, ఓబులాపూర్ పంచాయతీలకు తహశీల్దార్ నీతూ, లంబాడిపల్లి, సర్వాపూర్ పంచాయతీలకు వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, రాంపూర్, గొల్లపల్లి పంచాయతీలకు ఇంజనీరింగ్ అధికారి ఇబ్రహీం, మద్దుట్ల, గుడిపేట పంచాయతీలకు పశువైద్యాధికారి రాజ్ కుమార్ లు ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

# కాంగ్రెస్ నాయకుల పట్ల అనుచిత వాఖ్యలు మానుకోవాలి..

-వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్

కోనరావుపేట,ప్రభాతవార్త:

సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకుల పట్ల బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం మాట్లాడితే స్వాగతిస్తామని, కాని వ్యక్తిగత దూషణలకు దిగితే తాము కూడా బీఆర్ఎస్ నాయకుల పై దూషించడం జరుగు తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ఇలాంటి ఆరోపణలతో భయపెట్టే ప్రయత్నం చేస్తే, మరోసారి ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు బుద్ది చెబుతారని అన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత దూషణలను పక్కన పెట్టి, అభివృద్ధిలో అధికార పార్టీ వెంట నడవాలని సూచించారు. మరో మారు సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ల పట్ల అనుచిత వాఖ్యలు చేస్తే, బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి పాల్,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు వెంకటేష్,నాయకులు అనిల్,వేణు, కిరణ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసం కోల్పోయిన చైర్సపర్సన్‌పైన అవిశ్వాసం పెట్టాం

– బిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రజల విశ్వాసంతోపాటు కౌన్సిలర్ల విశ్వాసం కోల్పోయి మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పైన తాము అవిశ్వాసం పెట్టామని బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు సీపతి బానయ్య, వికె రవి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్‌బాడీస్‌కు అవిశ్వాసం నోటీసు అందించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అభివృద్ధి విషయంలో తమకు ఏమాత్రం సహకరించలేదని కౌన్సిలర్ల విశ్వాసాన్ని పోగొట్టుకున్నారని మంథని అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌పార్టీ మంత్రి శ్రీధర్‌బాబు ద్వారానే జరుగుతుందని నమ్మి తాము కాంగ్రెస్ పార్టీలో చేరి మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన అవిశ్వాస తీర్మాణం పెట్టామని వారు అన్నారు. వారి వెంట డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు ఉన్నారు.

# వెంకటాపూర్ గ్రామ రైతులకు సూచనలు ఇచ్చిన వ్యవసాయ అధికారి

మంథని రూరల్ - ప్రభాతవార్త

రైతులు వరిపంటలో కాండం తొలుచు పురుగుతో ఇబ్బందులు పడుతున్నారని వీటి నివారణపైన మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని వరిపంట వేసిన రైతులకు ఏవో చిందం శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. గురువారం గ్రామంలోని పలు వరిపొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు వస్తుందని దీనిని నివారించటానికి రైతులు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రాములు అదేవిధంగా క్లోరంత్రినిప్రోల్ 80 ఎంఎల్ ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. రైతులు వీటిని వరిపొలంపైన పిచ్‌కార్ చేస్తే కాండం తొలుచు పురుగు నాశనం అవుతుందని పంటదిగుబడి పెరుగుతుందన్నారు. ఆయన వెంట ఎఇవోలు మదూకర్, శివ, రైతులు పాల్గొన్నారు.



మంథని వార్త

# విద్యార్థులు గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలి..

-సాంఘిక సంక్షేమ శాఖలో అభివృద్ధి పనుల ప్రారంభం

-జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త:



విద్యార్థులు గొప్ప లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలోని ధర్మారం సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో రూ.25 లక్షలతో నిర్మించిన పలు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాలని, దానికి తగిన సాధన చేయాలన్నారు. గత ప్రభుత్వ హాయంలోనే సాంఘిక సంక్షేమ హాస్టల్ అభివృద్ధి చెందాయని అన్నారు. అందుకే విద్యార్థులకు ప్రైవేట్ హాస్టల్‌లో కంటే ప్రభుత్వ హాస్టల్ పై నమ్మకం పెరిగిందన్నారు. దానికి ఉదహరణ ఈ హాస్టల్ నిలుస్తుందని, ఎందుకంటే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని అన్నారు. విద్యార్థులకు మెరుగైనా సేవలందిస్తూ, మరింతగా హాస్టల్ పై విద్యార్థులకు నమ్మకం కలిగే అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. అనంతరం డైనింగ్ హాల్, రిడింగ్ హాల్‌తో పాటు విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్య,వారైన్ శ్రీనివాస్, నాయకులు గున్నాల లక్ష్మన్,రాఘవరెడ్డి, కొమ్ము ఎల్లయ్య, నాగుల రాజ్,పర్శరాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో మేళా, వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫొటో భవనంలో ఈ నెల 4న ఆదివారం నందన గార్డెన్స్ పెద్దపల్లిలో జరుగుతున్న ఫొటో మేళా, ఫొటో వర్క్‌షాప్ పోస్టర్‌ను అసోసియేషన్ ఫొటో భవనంలో గురువారం ఆవిష్కరించారు. వర్క్‌షాప్‌ను, ఫొటో మేళాను సభ్యులందరు ఉపయోగించుకొని, వర్క్‌షాప్‌లో ఇచ్చేటువంటి ఫొటోగ్రాఫర్ల పరివార్ కార్డును అందరూ తీసుకోవడానికి ఖచ్చితంగా వర్క్‌షాప్‌కు హాజరు కావాలని గోదావరిఖని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, ఉపాధ్యక్షులు దుస్స మహేష్, రామగిరి శ్రీనివాస్, తులసి, రెడ్డి రోజా రాణి, గడమల్ల రఘు, గౌడ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్యాం ప్రసాద్, గాండ్ల శ్రీనివాస్, విక్రం, దాగం రాకేష్, షర్ఫుద్దీన్, చిప్ప కుమారస్వామి, కోడి రామకృష్ణ, ఫొటో గ్రాఫర్ సభ్యులున్నారు.

# తెగుళ్లను అరికట్టేందుకు మోతాదులో యూరియా వాడాలి

## - మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ

చొప్పదండి ప్రభాతవార్త:

రైతులు తెగుళ్లను అరికట్టేందుకు ఇష్టానుసారంగా యూరియాను వాడవద్దని మోతాదులోనే వాడితే ఫలితం ఉంటుందని మండల వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ రైతులకు సూచించారు. ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట రెవెల్లి, పెద్దకుర్మపల్లి, గ్రామాలలో పలు పోలాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. జింకు లోపాలు ఉన్న వరి పంటకు జింకు రెండు గ్రాములకు లీటర్ నిటిని పిచికారి చేసి జింకు లోపాలను సవరించుకోవచ్చని అన్నారు. కాంప్లెక్స్ ఎరువులను రైతులు దుక్కిలోనే వేసుకోవాలని పైపాటున వేయకూడదని అన్నారు. మొగ్గిపురుగు



ఉధృతిని గమనించి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# జిపి పాలక వర్గానికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ పంచాయితి పాలక వర్గం నేటితో పూర్తి కావడంతో పాలక వర్గాన్ని అన్ని విభాగాల అధికారులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో పాలకవర్గం చేసిన అభివృద్ధిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి చిందం స్వరూప, వార్డు సభ్యులు బండారి యుగేందర్, కట్టెకోల పోచమల్లయ్య, పిట్టల కవిత, గన్నుజైపాల్ రెడ్డి, తాడ ఇందిర దేవి, కడారి వీరయ్య, భక్తు లక్ష్మీకుమార్, దుర్గం వసంత, కో ఆప్షన్ సభ్యులు గ్యాజంగి



రాములు, చీకటి అనూష, గుర్రాల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం అధ్యక్షునిగా గుర్రం చంద్రారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని విజయనగరం రెడ్డి రైతు సంఘం నూతన అధ్యక్షునిగా గుర్రం చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం సంఘ సభ్యులు ఎన్నికలు నిర్వహించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా గుర్రం చంద్రారెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు ఉపాధ్యాక్షునిగా ఉస్కే రాజశేఖర్ రెడ్డి (శేషు), డైరెక్టర్లుగా గుర్రం శంబులింగారెడ్డి, గుర్రం తిరుపతిరెడ్డి, గుర్రం జగన్నాథరెడ్డి, యాళ్ల మదుసుదన్ రెడ్డి, కల్లెం తిరుపతి రెడ్డి, మరిమడ్ల నారాయణ, గడ్డం రాజేశ్వర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అద్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, సభ్యులు వెల్మ రాజిరెడ్డి, కొమ్ముల హన్మంతరెడ్డి, యాళ్ల మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అద్యక్షునిగా రాజమౌళి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అద్యపకులుగా విధులు నిర్వహిస్తున్న కొయ్యుల రాజమౌళి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అద్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అద్యక్షులు బరిగేల నారాయణ నియామకం ఉత్తర్వులను ఆయనకు అంద జేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అభ్యున్నతికి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అద్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గుంటి రవి, రాష్ట్ర కమిటి సభ్యులు యాకుబ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు కరుణాకర్, జనార్దన్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూదాత నల్లను సన్మానించిన సర్పంచ్ నర్సింగ్ యాదవ్,పాలకవర్గ సభ్యులు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం రోజున బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తలపెట్టిన ప్రతి గ్రామానికి వైకుంఠ ధామం ఉండాలి అనే ఆలోచనలో భాగంగా జూలపల్లిలో వైకుంఠ ధామం నిర్మించడానికి ప్రభుత్వ స్థలం లేకపోగా 14 గుంటల భూమిని కొనుగోలు చేసి వైకుంఠ ధామం నిర్మాణం కోసం జూలపల్లి గ్రామపంచాయతీకి బహుమతిగా అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్‌రెడ్డిని సర్పంచ్ దారబోయిన నర్సింగ్‌యాదవ్,పాలకవర్గ సభ్యులు శాలువ,గజమాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య,అంగన్‌వాడీ టీచర్స్,ఆశావర్కర్స్,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఎలిగేడు,ప్రభాతవార్త :

కుష్టి వ్యాధి రాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు వ్యాధిపై గురువారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. శరీరంలో రాగి కలరు మచ్చలు ఏర్పడి స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ చేస్తారని తెలిపారు. కుష్టి వ్యాధి వస్తే భయపడవలసిన అవసరం లేదని ప్రభుత్వం మందులను ఉచితంగా అందజేస్తున్న అన్నారు. కుష్టి వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు దేవేందర్‌రావు,వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్పంచుల పదవీకాలం ముగిసింది...

# ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన

మొదటి పేజి తరువాయి...

గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులన్నింటిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి శుక్రవారం ఉదయం బాధ్యతలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంపిడివోలు, ఎంపివోలకు ప్రత్యేకపాలనపై ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేశారు.

బిల్లుల పెండింగులపై ఆందోళన... ఐదేళ్ళ క్రితం సర్పంచులుగా గెలుపొందిన వారు మొదట్లో ఉత్సాహంగా ఉన్నప్పటికి ప్రభుత్వం సరిగ్గా నిధులు విడుదల చేయకపోవడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అనేక మంది సర్పంచులు అప్పులపాలయ్యారు. పదవీకాలం ముగిసేలోపు బిల్లులు వస్తాయని ఆరు నెలలుగా ఎదురు చూసిన సర్పంచులకు నిరాశే మిగిలింది. గత అయిదేళ్ళలో పల్లెల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. డంపింగ్ యార్డులు, సిసిరోడ్లు, సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. పల్లె ప్రగతిలో పల్లెప్రకృతివనాలు మొక్కలు కొనుగోలు చేసినాటారు. కొన్ని గ్రామాల్లో పారిశుద్యం, సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు మరమ్మతులు, మొరం పసుంది సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికితోడు ప్రత్యేక అభివృద్ధి నిధులు, డిఎంఎఫ్‌టి, ఉపాధిహామీ కింద చేసిన సిసి రోడ్ల బిల్లులు గత కొన్ని నెలలుగా రావడం లేదు. ప్రధానంగా పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు కొన్ని నెలలుగా సక్రమంగా చెల్లించడం లేదు. ప్రభుత్వం అడపా దడపా విడుదల చేసే నిధులను అధికారులు మందుగానే విద్యుత్ బిల్లులు, సిబ్బంది వేతనాలు, ట్రాక్టర్ నెలసరి వాయిదాలు చెల్లించడంతో దాదాసు సగం గ్రామ పంచాయతీలకు నాయాపైసా మిగలడం లేదు. పెద్ద గ్రామ పంచాయతీల్లో కనీసం తమ పదవీకాలం ఆరు నెలలు పొడగిస్తే బిల్లులు వస్తాయన్నా ఆశలో ఉండగా ప్రత్యేకాధికారులకు నియమించడంతో అవకాశం లేకుండా పోయింది.

సమస్యలు పరిష్కారమయ్యేనా....! పల్లెల్లో పారిశుద్ధ్యం పనులు, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా వంటివి నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను సర్పంచులు,కార్యదర్శుల సహకారంతో వీటిని ఎప్పటికప్పుడు పరిష్కరించారు. ప్రత్యేకాధికారుల పాలనలో అధికారితో పాటు కార్యదర్శి ఆమోదంతో అవసరమైన పనులు చేయాల్సి ఉంటుంది. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు ఒకటికి రెండు సార్లు చెబితేనే సమస్యలు పరిష్కారమయ్యేవని, ఇతర ప్రాంతాల్లో ఉండే అధికారుల పాలనలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇక మాజీలే.... అయిదేళ్ళు ప్రజలతో మమేకమై అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించిన సర్పంచులు మాజీలుగా మారనున్నారు. తాజా మాజీలుగా మారనున్న సర్పంచులకు పర్సన్ ఇంచార్జి బాధ్యతలు అప్పుజెప్పాలని ప్రభుత్వానికి విన్నవించినా ప్రత్యేక పాలనవైపు మొగ్గుచూపింది. ఎన్నో సమస్యలు, గ్రామ ప్రజల పంచాయతీలతో బిజి బిజీగా అయిదేళ్ళు ప్రజల మద్య ఉంటూ పరిపాలన చేసిన సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఓ వైపు ప్రశంసలు, మరోవైపు చీత్కారాలతో వారు కుటుంబాలతో గడిపిన రోజుల తక్కువేనని చెప్పొచ్చు. పింఛన్ రాకున్న వీధి దీపం వెలగకపోయినా, మురుగుకాలువ నిర్వహణ సరిగా లేకున్నా రహదారులు అధ్వానంగా ఉన్నా వెంటనే గుర్తొచ్చేది సర్పంచే పంచాయతీలలో ఆశించినంత నిధులు లేకపోవడంతో కొంత నిరాశలో ఉండిపోయారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించడంతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. ఇతర పార్టీల మద్దతుతో గెలుపొందిన చాలా మంది సర్పంచులు అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నా ఆశించిన మేరకు పనులు జరగకపోవడంతో కొంత నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సిసి రహదారుల నిర్మాణాలు పూర్తిచేయించిన కొంత మంది సర్పంచులకు బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని కోరుతున్నారు.

# విద్యాసాగర్ రెడ్డికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని ఆర్నకొండ గ్రామ సర్పంచ్‌గా పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న దామేర విద్యాసాగర్ రెడ్డిని గ్రామ ఆదర్శ యువజన సంఘం, మాల సంఘం అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ యువజన సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ చేసిన కృషిని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత రాజకీయ భవిష్యత్తు ఆయనకు ఉంటుందిన వారు ఆశబావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల గట్టయ్య సునంద, ఆదర్శ యువజన సంఘం అద్యక్షులు కాటం శంకర్, గౌరవ అద్యక్షులు తమ్మడి రాజేశం, ఉపాధ్యాక్షులు తమ్మడి శ్రీనివాస్ లచ్చయ్య, కుక్కల రాములు, తమ్మడి శ్రీనివాస్, పిట్ట పొచయ్య, తమ్మడి రామనర్సయ్య, కాటం రాములు, పలువురు ఆదర్శ యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పిఓఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** పిఓఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని, పని చేసే ప్రదేశాలలో వేధింపులకు గుర్తైతే వెంటనే మహిళా వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పిఓఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మహిళా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, మహిళలకు పని చేసే ప్రదేశాలల లైంగిక వేధింపులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కమిటీలు ఉన్నాయని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సిఐ క్రిష్ణ మాట్లాడుతూ షీ టీం ద్వారా మహిళలు చేసే ఫిర్యాదుల వివరాలు బయటకు చెప్పమని, మహిళలు పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం కూడా లేదని, తమ ఫిర్యాదును సెల్ నెంబర్ 6303923700కు పంపాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బేటీ పడావో బేటీ బచావో, బాల్య వివాహాల నివారణ, మహిళా సాధికారత వంటి పలు అంశాలపై నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, ఎన్ఐలు రాజేంద్ర ప్రసాద్, శివాని, జిల్లా కో ఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్‌లు సుచరిత, స్వప్న, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం

- జిల్లాలో 45 మంది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్,ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్పెక్టర్,ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళా కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 45 మంది బాలకార్మికులను గుర్తించి సిడబ్ల్యూసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరు కావడం జరిగింది.45 మంది బాల కార్మికులతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 18 మందిని రిహబులేషన్ సెంటర్‌కు తరలించి వారికి స్కూల్స్‌లో జాయిన్ చేయడం జరిగింది.ఇతర రాష్ట్రాలకు చెందిన 27 మంది వారివారి రాష్ట్రాలకు పంపిణీ తల్లిదండ్రులను అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను,బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిపిన వెంటనే డయల్ 100కి కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.బాల కార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనిఆ అన్నారు.పోలీస్ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పైన అవిశ్వాసం నోటీస్

- కలెక్టర్‌కు అవిశ్వాసంపై నోటీసు అందజేత

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజపైన, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌పై మున్సిపల్ కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని ప్రకటించారు. ఈ మేరకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్‌ అరుణశ్రీకి అవిశ్వాస నోటీసు అందించారు. గత రెండు రోజుల క్రితం మంథని నుండి హైదరాబాద్‌కు వెళ్లిన కౌన్సిలర్లలో 7గురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన 7గురు కౌన్సిలర్లు రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం వారు నేరుగా హైదరాబాద్ నుండి నేరుగా పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని అదనపు కలెక్టర్‌కు అవిశ్వాసం 9 మంది కౌన్సిలర్ల సంతకాలతో అవిశ్వాసం నోటీసును అందించారు. 13వ వార్డు కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు అవిశ్వాసం నోటీసు అందించారు. మంథని మున్సిపల్‌లో బిఆర్ఎస్ పార్టీకి 11 మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీకి 2 కౌన్సిలర్లు ఉండగా ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 7గురు కౌన్సిలర్లు చేరటంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల సంఖ్యాబలం 9కి చేరుకుంది. అవిశ్వాసానికి సరిపడ కౌన్సిలర్లు ఉండటంతో అవిశ్వాసం పెట్టి చైర్‌పర్సన్‌ను తొలగించటానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పైన అవిశ్వాసం నోటీసును కౌన్సిలర్లు ఇవ్వటంతో మంథనిలో రాజకీయం వేడెక్కింది.



# సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 112శాతం బొగ్గు ఉత్పత్తి

- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం ఎల్వి.సూర్యనారాయణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో జనవరి నెలలో 112శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం ఎల్వి.సూర్యనారాయణ తెలిపారు. గురువారం జనవరి మాసానికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డెన్ వెలికి తీత, రవాణా వివరాలను విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, జిఎం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో 9,02,700 టన్నులకు గాను 10,07,428 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్టు తెలిపారు. ఓబి వెలికి తీతలో 53,00,000 క్యూబిక్ మీటర్లకు గాను 48,40,473 మీటర్లతో 91శాతం ఓబి వెలికి తీయడం జరిగిందని తెలిపారు. ఈ నెలలో ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి 9,36,994 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 76,42,300 టన్నులకు గాను 74,87,572 టన్నులతో 98శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. రాబోయే రెండు నెలలో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే ఈ ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి రికార్డు స్థాయిలో 217 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేయడం జరిగిందని, దీనికి సహకరించిన ఉద్యోగులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వార్షిక లక్ష్యాలను సాధించాలని అన్నారు. చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు గనులను సందర్శించి, ఉత్పత్తి పెరుగుదలకు సూచనలు, సలహాలను స్వీకరించడం జరుగుతుందని జిఎం ఎల్వి. సూర్యనారాయణ తెలిపారు. సమావేశంలో వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, ఎస్ఓటుజిఎం బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డివైపిఎం వేణుగోపాల్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పంచాయతీలకు ప్రత్యేకాధికారులు వీరే

**ముత్తారం, ప్రభాతవార్త:** గురువారం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ముత్తారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నియమించారు. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీకి ఎండి.సమీయుద్దీన్, దరియాపూర్‌కు డి.వేణు మాదవ్, హరిపురంకు ఎం.శ్రీధర్, ఇప్పలపల్లి (రామక్రిష్ణాపూర్)కి ఎం.సాయిరామ్, కేశనపల్లికి కె.అజయ్‌కుమార్, ఖమ్మంపల్లికి ఎన్.సంధ్య, లక్కారంకు హారిక, మచ్చుపేటకు ఎం.వరలక్ష్మి, ముత్తారంకు తహశీల్దార్ బి.రాజేశ్వరీ, మైదంబండకు ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఓడేడుకు దేశ్‌పాండే మాధవి, పారుపల్లికి ఆర్.స్వరూప, పోతారంకు జి.ప్రణవ్ కుమార్, సీతంపేటకు డిప్యూటీ తహశీల్దార్ సిహెచ్.ఉదయ్ కుమార్‌లను నియమించారు. ఈ మేరకు ప్రత్యేకాధికారులు నేటి నుంచి కొలువుదీరనున్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో ఉండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదని, రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదని, జన సచారం, అనుమతి పత్రాలలో పేర్కొబడిన ప్రాంతాలలో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 29వ తేదీ వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర్ పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ తెలిపారు.



## రామగుండం సిపిగా

# తరుణ్ జోషికి అదనపు బాధ్యతలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మల్టీ జోన్ 2 ఐజిగా విధులు నిర్వహిస్తున్న తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర డిజిపి రవి గుప్త మల్టీ జోన్ 2 ఐజిగా విధులు నిర్వహిస్తున్న తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సిపిగా విధులు నిర్వహించిన రెమా రాజేశ్వరీని ఉమెన్ సేఫ్టీ డిఐజిగా బాధ్యతలు స్వీకరించాలని డిజిపి ఆదేశించారు.



# సభ స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నేడు ఇంద్రవెల్లిలో జరిగే తెలంగాణ పునర్నిర్మాణ సభకు సంబంధించిన ఏర్పాట్లపై ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి మంత్రి దనసరి సీతక్కతో కలిసి ఖానాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పరిశీలించారు. ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

